
## తుమ్మల చెరువు వద్ద ఉద్రిక్తత

- చేపల చెరువు కరకట్టలను కూల్చేందుకు వచ్చిన అధికారులు
- అడ్డుకున్న రైతు దంపతులు



6





ఖమ్మం మార్కెట్‌కు అమ్మకానికి వచ్చిన మిర్చి బస్తాలు

## మార్కెట్‌కు పోటెత్తిన
# ఎర్ర బంగారం

### ఈ సీజన్‌లో తొలిసారిగా సుమారు 40వేల బస్తాల రాక

ఖమ్మం మార్కెట్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలోని వ్యవసాయ మార్కెట్‌కు ఎర్రబంగారం (తేజా రకం కొత్త మిర్చి) పోటెత్తింది. సోమవారం సుమారు 40 వేల మిర్చి బస్తాలు అమ్మకానికి వచ్చాయి. కొత్త మిర్చి సీజన్ ప్రారంభమయ్యాక తొలిసారిగా పంట ఇంత భారీ మొత్తంలో రావడం ఇదే ప్రథమం. మార్కెట్‌కు గత శని, ఆదివారాలు రెండు రోజులు వరుసగా వారాంతపు సెలవులు ఉన్న నేపథ్యంలో సోమవారం రైతులు పంటను భారీగా అమ్మకానికి తెచ్చారు. వారం రోజుల క్రితం రోజుకు 20వేల నుంచి 25వేల బస్తాల వరకు వస్తుండగా.. ప్రస్తుతం 40వేల బస్తాలకు పైగా అమ్మకానికి వచ్చాయి. ఈ క్రమంలో మార్కెట్ యార్డు ఉదయం 9 గంటల కల్లా మిర్చి బస్తాలతో నిండిపోయింది.

ఇదిలా ఉండగా మార్కెట్లో క్వింటాలు మిర్చి రూ.14,800లు నిర్ణయించగా నాణ్యతను బట్టి క్వింటాలు రూ.10,000ల నుంచి రూ.14,500ల వరకు వ్యాపారులు కొనుగోలు చేశారు. మిర్చి కొనుగోళ్లను మార్కెట్ కమిటీ ఛైర్మన్ యర్రగర్ల హన్మంతరావు, వైస్ ఛైర్మన్ తల్లాడ రమేష్, సెక్రెటరీ ప్రవీణ్‌రెడ్డి, గ్రేడ్ టూ సెక్రెటరీ సృజన్‌కుమార్, అసిస్టెంట్ సెక్రెటరీ వీరాంజనేయులు తదితరులు సమీక్షించారు.



7

## అండర్ -17 తెలంగాణ క్రికెట్ జట్టు కెప్టెన్‌గా వైష్ణవి

# 'రైతు భరోసా' షురూ

- ఎకరానికి రూ.6వేల చొప్పున జమ
- సాగుకు యోగ్యమైన భూములకే వర్తింపు
- తొలిదశలో పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాల్లో అమలు





మధిరటౌన్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): రైతు భరోసా పథకం పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన గ్రామాల్లో అర్హులైన రైతులకు సోమవారం డబ్బులు జమ అయ్యాయి. తెలంగాణలో భూమి ఉన్న ఆంధ్రా రైతులతోపాటు ఇతర రాష్ట్రాలలో ఉన్న రైతులకు, ప్రభుత్వ ఉద్యోగులకు సైతం రైతు భరోసా నిధులు జమ అయ్యాయి. పైలట్ ప్రాజెక్టు కింద మధిర నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఐదు గ్రామాలు ఎంపికయ్యాయి. మధిర మండలంలో చిలుకూరు గ్రామం ఎంపిక కాగా ఈ గ్రామంలో 44మందికి ఇందిరమ్మ ఇళ్లు, 69 మందికి రేషన్‌కార్డులు, 47 మంది ఇందిరా ఆత్మీయ భరోసా కింద ఎంపిక కాగా 809 మంది రైతులు రైతు భరోసాకు అర్హులుగా తేలారు. ఎర్రుపాలెం మండలంలో ఎంపికైన రాజులదేవరపాడులో 106 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 75 మందికి రేషన్ కార్డులు, ఇందిరా ఆత్మీయ భరోసాకు 23మంది ఎంపిక కాగా ఈ గ్రామం మామునూరు రెవెన్యూ పరిధిలో ఉండగా ఆ రెవెన్యూలో ఉన్న మిగతా నాలుగు గ్రామాలకు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి.

బోనకల్ మండలంలో ఎంపికైన గార్లపాడు గ్రామంలో 22 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 31 మందికి రేషన్ కార్డులు, 27మంది ఆత్మీయ భరోసాకు ఎంపిక కాగా, 632మంది రైతులు రైతు భరోసాకు ఎంపికయ్యారు. చింతకాని మండలంలో ఎంపికైన రెపల్లెవాడ గ్రామంలో 48మందికి ఇందిరమ్మ ఇళ్లు, 47 మందికి రేషన్ కార్డులు, 48 మంది ఆత్మీయ భరోసాకు ఎంపిక కాగా, 409 మంది రైతులు రైతు భరోసాకు ఎంపికయ్యారు, ముదిగొండ మండలంలో ఎంపికైన ఖానాపురం గ్రామంలో 107 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 32 మందికి రేషన్ కార్డులు, 35 మంది ఆత్మీయ భరోసాకు ఎంపిక కాగా 144 మంది రైతులు రైతు భరోసాకు ఎంపికయ్యారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాల్లో సైతం గ్రామ సభల్లో తమకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద తమకు కూడా అర్హత ఉందని పలువురు దరఖాస్తు చేసుకున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో రైతు భరోసా కింద ఐదు రెవెన్యూ గ్రామాలలో 5159 మంది రైతులకు 16,730 ఎకరాలకు రూ.9.88కోట్ల సొమ్ము రైతుల అకౌంట్లలో జమ అయ్యాయి.

**గతం కంటే ఎంతో మెరుగు.. : శీలం వెంకటరామిరెడ్డి, మామునూరు, ఎర్రుపాలెం మండలం**



రైతు భరోసాకు ప్రభుత్వం పరిమితి విధిస్తుందని అనుకున్నాం.. కానీ అలాంటిదేమీ లేకుండా గతం కంటే మెరుగ్గా డబ్బులు జమ చేసింది. నాకున్న 9.22 ఎకరాలకు గాను తొలి విడతగా రూ.57,300 డబ్బులు జమ అయ్యాయి. గతంలో ఎకరం వరకు ఉన్న రైతులకు ముందుగా డబ్బులు వేసేవారు. కానీ ఈసారి ఎంత భూమి ఉంటే అంతమేర అర్హులందరికీ రైతుభరోసా డబ్బులు జమచేశారు.



> సన్నధాన్యం పండించిన రైతులకు ఈ ఏడాది 'బోనస్' లాభం దక్కింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాలుకు రూ.500బోనస్ ఇవ్వడంతో రైతులకు అదనపు ఆదాయం దక్కింది. జిల్లాలో వానాకాలం సీజన్‌లో రూ.123.79కోట్లను బోనస్ రూపంలో సన్నధాన్యం పండించిన రైతులు అందుకున్నారు. ప్రస్తుతం జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు చివరి దశకు చేరుకున్నాయి. ఈనెల 31 వరకు ధాన్యం కొనుగోళ్లు కొనసాగనున్నాయి. వైరా, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల్లోని కొన్ని మండలాల్లో ఇంకా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయి.

## ధాన్యం రైతుకు
# 'బోనస్' పంట

- సన్నధాన్యానికి రూ.123.79 కోట్ల చెల్లింపు
- నెలాఖరుకు ముగియనున్న కొనుగోళ్లు
- ఈసారి 'ప్రైవేటు'లోనూ దక్కిన మద్దతు ధర
- సీజన్ ప్రారంభంలో పోటీపడి కొనుగోలు చేసిన వ్యాపారులు
- యాసంగిలోనూ పెరిగిన సన్నధాన్యం సాగు

ఖమ్మం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఈ ఏడాది ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం క్వింటాకు ఏ-గ్రేడ్ రకానికి రూ.2,320, బీ-గ్రేడ్ రకానికి రూ.2,300 మద్దతు ధర ప్రకటించగా.. రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి రూ.500బోనస్ ప్రకటించిన విషయం తెలిసిందే.. దీని ప్రకారం బోనస్‌తో కలిపి సన్నధాన్యం ఏ-గ్రేడ్ రకానికి రూ.2,820లకు ప్రభుత్వం కొనుగోలు చేయడంతో జిల్లా రైతులు రూ.123.79కోట్లను అదనంగా అందుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 2,76,074 మె.ట. ధాన్యం కొనుగోలు చేశారు. సహకార సంఘాల ద్వారా 162 కొనుగోలు కేంద్రాలు, డీఆర్‌డీఏ స్వయం సహాయక సంఘాల ద్వారా 151, డీసీఎంఎస్ ద్వారా 28, మెప్మా ద్వారా 3, మొత్తం 334 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యం కొనుగోళ్లు చేశారు. వానాకాలం సీజన్ ముగియడంతో ఇప్పటికే చాలా కొనుగోలు కేంద్రాలు మూసివేయగా కొన్ని ప్రాంతాల్లో 31వ తేదీ వరకు కొనుగోళ్లు కొనసాగనున్నాయి. ఇప్పటివరకు జిల్లాలో రూ.640.49 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేయగా రైతులకు రూ.614కోట్లు చెల్లించారు. మిగిలిన సొమ్ము కూడా రెండురోజుల్లో చెల్లించనున్నారు. ధాన్యం కొనుగోళ్లు 96శాతం ఇప్పటికే పూర్తయినట్టు జిల్లా అధికారులు తెలిపారు. కాగా ఇప్పటివరకు జిల్లాలో 43,060 మంది రైతులకు రూ.123.79కోట్లు బోనస్ అందించారు.

'ప్రైవేటు'లోనూ మంచి ధర

సీజన్ ప్రారంభంలో ధాన్యం కొనుగోళ్లలో కొన్ని ఇబ్బందులు ఎదురైనా తర్వాత అధికారులు మిల్లుల సంఖ్య పెంచడం, నిబంధనలు సడలించడంతో కొనుగోళ్లు చకచకా సాగాయి. గతంలో జిల్లాకు సంబంధించిన మిల్లులు సీఎంఆర్ బియ్యం పెండింగ్‌లో ఉంచడంతో పలుచోట్ల కేసులు నమోదయ్యాయి. బకాయిలున్న మిల్లులకు సీఎంఆర్ ధాన్యం కేటాయిచవద్దని ఆదేశాలు రాగా తర్వాత బ్యాంకు గ్యారంటీలు లేకపోయినా యజమానులు ఇచ్చే గ్యారంటీలతో ధాన్యం మిల్లులకు ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారు. దీనికితోడు ప్రైవేటు వ్యాపారులు కూడా ఈసారి ధాన్యానికి మద్దతు ధరకు అదనంగా పెట్టి కొనుగోలు చేశారు. కల్లాల వద్దే పచ్చి ధాన్యం కొనుగోలు చేసి సూర్యాపేట, మిర్యాలగూడెం, ఏపీలోని రాజమండ్రి, ఏలూరు, జగయ్యపేటకు తరలించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.500బోనస్ ప్రకటించడంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు కూడా సన్న ధాన్యం భారీగానే వచ్చింది. మొత్తం మీద వానాకాలం సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగడంతో పాటు రైతులకు 'బోనస్' రూపంతో అదనపు ఆదాయం దక్కడంతో వారిలో ఆనందం వ్యక్తమవుతోంది. యాసంగిలోనూ ప్రభుత్వం సన్న ధాన్యానికి బోనస్ ఇస్తామని ప్రకటించడంతో జిల్లాలో రెండో పంటలోనూ సన్నధాన్యం సాగు పెరిగింది.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- రైతులు తమ భూములను అమ్ముకోవద్దు
- నాడు తీసుకున్న నిర్ణయాలు నేడు ఫలితాలనిస్తున్నాయి
- అల్లీపురం సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ప్రజల ప్రశ్నలకు నేరుగా అధికారులతోనే సమాధానాలు

ఖమ్మం సంక్షేమ విభాగం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోని 15వ డివిజన్‌లో రూ.8.45కోట్లతో అల్లీపురం నుంచి రామకృష్ణాపురం వరకు చేపట్టిన మూడు రోడ్ల పనులకు సోమవారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ రావూరి కరుణ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి తుమ్మల తనదైన శైలిలో ప్రసంగించారు. సభకు వచ్చిన రైతులను పేరుపేరునా పలకరించారు. పదేళ్ల క్రితం తాను ఖమ్మం ఎమ్మెల్యేగా ఉన్న నాటి పరిస్థితులను గుర్తు చేశారు. ఆనాడు ముందుచూపుతో తీసుకున్న నిర్ణయాలే.. నేడు రైతులకు ప్రయోజనకరంగా మారాయని, ఖమ్మం విలీన ప్రాంతాల అభివృద్ధికి బాటలు వేశాయన్నారు. అక్రమ కట్టడాలను ప్రజలు అడ్డుకోవాలన్నారు. రైతులు తమ భూములను అమ్ముకోవద్దని సూచించారు. పూర్వం ఎడ్లబండ్లు తిరిగిన రహదారుల నేడు జాతీయ రహదారులుగా మారాయన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ప్రజలు అభివృద్ధికి సహకరించాలన్నారు. నాయకులు ఎన్ని పార్టీలు మారినా స్థానికంగా అభివృద్ధికి సహకరించాలన్నారు. మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ (మిగతా 6వ పేజీలో)



విద్యుత్‌శాఖ అధికారితో ప్రజలకు వివరణ ఇప్పిస్తున్న మంత్రి తుమ్మల

## నివేదిక సానుకూలమేనా?

- కొత్తగూడెంలో ఎయిర్‌పోర్టు సాధ్యాసాధ్యాలపై ఈ నెల 23న కేంద్ర బృందం సర్వే
- వారు ఇచ్చే నివేదిక ఆధారంగానే సాంకేతిక బృందం రాక
- పూర్తిస్థాయిలో సమాచారం ఇవ్వడంలో జిల్లా యంత్రాంగం సఫలీకృతం



6

## లంచం ఇస్తేనే పని అవుతుందన్నాడు...

- సత్తుపల్లి మునిసిపాలిటీ వార్డు ఆఫీసర్ వినోద్ వేధింపులు
- ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు మంజూరుకు రూ.3వేల డిమాండ్
- బాధితురాలి ఫిర్యాదుతో వలపన్ని పట్టుకున్న ఏసీబీ



సత్తుపల్లి రూరల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డు మంజూరు కోసం రూ.2500 లంచం తీసుకుంటూ మునిసిపల్ వార్డు ఆఫీసర్ ఏసీబీకి పట్టుబడ్డాడు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మునిసిపాలిటీ పరిధిలో సోమవారం ఈ ఘటన జరిగింది. ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. సత్తుపల్లి మునిసిపాలిటీలో 18వ వార్డుకు చెందిన ఓ మహిళ ప్రజాపాలన గ్రామసభలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుకోసం దరఖాస్తు చేసుకుంది. 23న గ్రామసభ ముగియగా.. ఈ పథకాల లబ్ధిదారుల జాబితాలో ఆమె పేరు రావాలంటే రూ.3వేలు లంచం ఇవ్వాలని వార్డు ఆఫీసర్ నల్లంటి వినోద్ 24న డిమాండ్ చేశాడు. అయితే సదరు మహిళ మొదటి విడతగా రూ.2,500 ఇచ్చేందుకు అంగీకరించి తరువాత ఏసీబీ అధికారులను సంప్రదించింది. దాంతో ఏసీబీ అధికారులు పథకం పన్నారు. సదరు మహిళ సోమవారం సత్తుపల్లి పాత సెంటర్‌లోని డీసీబీ బ్యాంక్ పక్కన వార్డు ఆఫీసర్‌కు రూ.2500 లంచం ఇవ్వబోతుండగా ఏసీబీ డీఎస్పీ తన సిబ్బందితో వెళ్లి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాడు. అనంతరం నిందితుడిని సత్తుపల్లి మునిసిపల్ కార్యాలయానికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి వరంగల్ సెషన్స్ కోర్టు జడ్జి ముందు హాజరు పరచనున్నట్టు అధికారులు తెలిపారు.

# వైరస్ సోకి...

- 3 వేల కోళ్ల మృత్యువాత
- వీఎం బంజరలో ఘటన

పెనుబల్లి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) వైరస్ సోకటంతో 3వేల బ్రాయిలర్ కోళ్ల మృతి చెందిన ఘటన సోమవారం వీఎం బంజరలో జరిగింది. వీఎం బంజరకు సమీపంలోని తూరపాటి అబ్బస్వామి అనే రైతుకు చెందిన కోళ్ల ఫాంను కొండపల్లి ఉప్పయ్య అనే వ్యక్తి అద్దెకు తీసుకొని కోళ్లను పెంచుతున్నాడు. అయితే గత మూడు రోజులుగా వైరస్ బారినపడి కోళ్లు చనిపోతున్నాయి. ఈ క్రమంలో సోమవారం ఒక్కరోజే 2 వేలకు పైగా కోళ్లు మృతి చెందాయి. ఇప్పటి వరకు మొత్తం 3వేల కోళ్లు మృతి చెందాయని ఉప్పయ్య తెలిపాడు. మృతి చెందిన కోళ్లను పరీక్షించిన పెనుబల్లి పశువైద్యాధికారి సృజన వైరస్ బారినపడి కోళ్లు మృతి చెందాయని తెలిపాడు. ఇప్పటి వరకు పిల్లలను పెంచేందుకు రూ.1లక్ష వరకు పెట్టుబడి ఖర్చు చేసినట్లు ఫామ్‌ను అద్దెకు తీసుకున్న ఉప్పయ్య తెలిపాడు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు. మృతి చెందిన కోళ్లను ఎక్స్‌కవేటర్‌తో గొయ్యి తీసి పాతి పెట్టినట్లు తెలిపాడు.



మృత్యువాత పడ్డ కోళ్లు



## 30న అల్లీపురంలో రెవెన్యూ మేళా

**తుమ్మల ఆదేశంతో కదిలిన కేఎంసీ**

ఖమ్మం సంక్షేమ విభాగం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశాలతో ఖమ్మం నగర పాలక సంస్థ రెవెన్యూ అధికారులు విలీన గ్రామాలైన 15వ డివిజన్ బాట పట్టనున్నారు. సోమవారం అల్లీపురంలో మంత్రి తుమ్మల బహిరంగ సభలో మాట్లాడుతుండగా స్థానికులు పలుసమస్యలను లెవనెత్తారు. దీంతో స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్‌లో కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో మాట్లాడారు. ప్రజలకు సమస్యగా మారిన ఇంటి నెంబర్లు, ఇంటి పన్నుల సమస్యలను వివరించారు. తర్వాత మంత్రి ఓఎస్‌డీ రంజిత్‌కుమార్, కాంగ్రెస్ నాయకుడు సాధు రమేశ్‌రెడ్డి కేఎంసీ కార్యాలయంలో కమిషనర్‌తో సమావేశమయ్యారు. విలీన గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, బహిరంగ సభల్లో వచ్చిన వినతులను వివరించారు. దీంతో స్పందించిన కమిషనర్ ఈనెల 30న 15వ డివిజన్‌లోని అల్లీపురంలో రెవెన్యూ మేళాను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దరఖాస్తులను స్వీకరించి వాటికి పరిష్కారం చూపుతామని కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రకటించారు.

# నివేదిక సానుకూలమేనా?

- కొత్తగూడెంలో ఎయిర్‌పోర్టు సాధ్యాసాధ్యాలపై ఈ నెల 23న కేంద్ర బృందం సర్వే
- వారు ఇచ్చే నివేదిక ఆధారంగానే సాంకేతిక బృందం రాక
- పూర్తిస్థాయిలో సమాచారం ఇవ్వడంలో జిల్లా యంత్రాంగం సఫలీకృతం



స్థలాన్ని పరిశీలిస్తున్న ఏఏఐ కేంద్ర సర్వే బృందం(ఫైల్)

కొత్తగూడెం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : కొత్తగూడెంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై ఈ నెల 23న ఏఏఐ బృందం సభ్యులు చేపట్టిన సర్వేపై ఉత్కంఠ నెలకొంది. ఈ బృందం కొత్తగూడెంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేసేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తేనే మరోసారి సాంకేతిక నిపుణుల బృందం వస్తుంది. ఎయిర్‌పోర్టుకు సంబంధించిన ఎయిర్‌విండ్, ఎత్తుపల్లాల పరిస్థితి ఇతర సాంకేతిక పరమైన అంశాలను వారు అధ్యయనం చేస్తారు.

ఇక ఎయిర్‌పోర్టుకు ప్రతిపాదించిన 950 ఎకరాల స్థలంలో 750 ఎకరాల స్థలం సోషల్ ఫారెస్ట్ భూమిగానే ఉంది. ఆ భూమికి అటవీశాఖ నుంచి ఫారెస్ట్ క్లియరెన్స్‌లు రావాల్సి ఉంటుంది. ఫారెస్ట్ క్లియరెన్స్‌లు రావాలంటే అటవీశాఖకు తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో కానీ, మరో జిల్లాలో కానీ 750ఎకరాల ప్రభుత్వ భూమిని వారికి చూపించి ఆ శాఖకు అందజేయాల్సిన పరిస్థితి ఉంటుంది. అప్పుడే ఆ శాఖ ఎయిర్‌పోర్టు అథారిటీకి ఎయిర్‌పోర్టు నిర్మాణం చేపట్టేందుకు ఫారెస్ట్ నుంచి క్లియరెన్స్‌లు అందజేస్తారు. అప్పుడు స్థలాన్ని ఏఏఐ బృందం తీసుకుని ఎయిర్‌పోర్టు నిర్మాణానికి స్థలం అనుకూలంగా ఉంటే కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి ఆ భూమి వెళ్తుంది.

ఈ నెల 23న స్థల పరిశీలనకు వచ్చిన బృందానికి జిల్లా యంత్రాంగం పూర్తి సమాచారాన్ని అందజేసింది. పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రతినిధి బృందానికి సానుకూల అంశాలను తెలియజేశారు. కలెక్టరేట్‌లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు సమావేశమై సమీక్షించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యాటక ప్రాంతాలు, కిన్నెరసాని, చంద్రుగొండ మండలంలోని కనకగిరి గుట్టలు, సింగరేణి సంస్థ, కేటీపీఎస్, స్పాంజ్‌ఐరన్, హెవీవాటర్ ప్లాంట్, భద్రాచలం ఐటీసీ బీపీఎల్, బీటీపీఎస్ తదితర ప్రతిష్ఠాత్మకంగా కేంద్ర ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు తదితర వాటన్నింటిని క్షుణ్ణంగా సభ్యులకు వివరించారు. దక్షిణ అయోధ్య అయినటువంటి భద్రాచలం పుణ్యక్షేత్రానికి వివిధ రాష్ట్రాల నుంచి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుంచి అత్యధికంగా సీతారామచంద్ర దేవాలయ దర్శనాన్ని చేసుకునేందుకు భక్తులు వస్తారని వివరించారు. సర్వే బృందం ఒకరకంగా సంతృప్తి వ్యక్తం చేసినట్టు సమాచారం. మరోవైపు ఎయిర్‌పోర్టు కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు జిల్లా మంత్రులు, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నారు.

**కేంద్ర ప్రభుత్వానికి తుది నివేదిక**

కొత్తగూడెంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు ఇక్కడ భౌగోళిక పరిస్థితి అనుకూలంగా ఉందని సర్వేకు వచ్చిన ప్రత్యేక సర్వే పర్యవేక్షక బృందం చూచాయగా ప్రకటించినట్లు సమాచారం. గత పదేళ్ల వాతావరణ పరిస్థితులను క్రోడీకరిస్తామని చెప్పారు. ఏఏఐ ఉన్నతాధికారులు, సాంకేతిక నిపుణులు, తెలంగాణ ఏవియేషన్ కార్పోరేషన్ అధికారులు కేంద్ర ప్రతినిధి బృందం నిర్వహించిన బృందం డిల్లీలో కేంద్ర ప్రభుత్వానికి అందచేసి వీలైనంత త్వరలో విమానాశ్రయ పనులకు శ్రీకారం చుట్టేలా తుదినివేదిక విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.



రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న ఆయకట్టు రైతులు

## తుమ్మల చెరువు వద్ద ఉద్రిక్తత

- చేపల చెరువు కరకట్టలను కూల్చేందుకొచ్చిన అధికారులు
- అడ్డుకున్న రైతు దంపతులు

కొణిజర్ల, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న చెరువులో నిర్మించిన చేపల చెరువు కరకట్టలను తొలగించేందుకు వెళ్లిన అధికారులను రైతు దంపతులు అడ్డుకున్న సంఘటన మండలంలోని లాలాపురం గ్రామంలో సోమవారం జరిగింది. కరకట్టలను కూల్చేందుకు జేసీబీతో వచ్చిన మత్స్య శాఖ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను సదరు రైతు దంపతులు ససేమిరా అంటూ కూల్చటానికి ఒప్పుకోలేదు. తమ పట్టా భూమిలోనే చెరువు వేశామని స్పష్టం చేశారు. అధికారులు మాత్రం ఆ భూమి లాలాపురం తుమ్మల చెరువు పరిధిలో ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని, చెరువులో చేపల చెరువును ఏర్పాటు చేయటానికి వీలులేదని, శిఖంలో నీళ్లలేకపోతే పంటలు పండించుకోవాలి తప్ప, వ్యాపారాలు చేపటానికి అనుమతులు లేవన్నారు.

ఈ క్రమంలో అధికారులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్‌ఐ సూరజ్, సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని సదరు రైతు దంపతులతో మాట్లాడారు. ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించాలని తెలిపారు. తాము చెరువులో చేపలు పోసుకున్నామని, కట్టలు తొలగిస్తే నష్టం వస్తుందని కొద్దిరోజులు సమయం ఇవ్వాలని రైతు దంపతులు కోరారు. అయితే అక్రమంగా నిర్మించిన కరకట్టలను తొలగించాలని పలువురు ఆయకట్టు రైతులు రోడ్డుపై బైఠాయించి డిమాండ్ చేశారు. కాగా, చెరువు వద్ద ఘర్షణ జరుగుతున్న విషయం తెలుసుకున్న సీఐ సాగర్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. చేపలు పోసిన ప్రాంతాన్ని, కరకట్టలను పరిశీలించారు. ఆధారాలను తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు రావాలని సదరు రైతుకు సూచించారు. చీకటి పడటంతో ప్రస్తుతం కూల్చటం ఆపారు. చెరువు వద్దకు వచ్చిన అధికారుల్లో డీఎఫ్‌లో శివప్రసాద్, ఇరిగేషన్ ఏఈ నాగేంద్రకుమార్, కొణిజర్ల తహసీల్దార్ రాము, ఆయా శాఖల సిబ్బంది ఉన్నారు.

## 'గిరిజన సంస్కృతి' పురాతన వస్తువులు సేకరించాలి

**ఐటీడీఏ పీవో బి.రాహుల్**



పనులను పరిశీలిస్తున్న పీవో రాహుల్

భద్రాచలం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఐటీడీఏ ప్రాంగణంలో పర్యాటకులు సందర్శించడానికి ముస్తాబు చేస్తున్న మ్యూజియంలో గిరిజన సంస్కృతికి సంబంధించిన వస్తువులు, ఏమైనా ఉంటే సేకరించి మ్యూజియంలో ఉంచాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. సోమవారం పీవీటీజీ గిరిజన ప్రతినిధులు, కమిటీ సభ్యులతో కలిసి ఆయన మ్యూజియాన్ని సందర్శించి బోటింగ్ చేసే చెరువు పనులు, చిన్నారులకు ఏర్పాటు చేస్తున్న క్రీడా స్థలం, బాక్స్ క్రికెట్ గ్రౌండ్లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పీవో రాహుల్ మాట్లాడుతూ పురాతన గిరిజన సంస్కృతికి సంబంధించిన కళాఖండాలు సేకరించి మ్యూజియంలో సమకూర్చడం జరిగిందని, ఇంకా పాతతరానికి సంబంధించిన కళాఖండాలు, ఇతర వస్తువులు ఏమైనా ఉంటే గ్రామాల్లో సేకరించి అందజేయాలన్నారు. శ్రీరామనవమి నాటికి మ్యూజియం పనులు పూర్తి చేసి వచ్చే భక్తుల కోసం తప్పనిసరిగా మ్యూజియం సందర్శించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామని, అందుకు గిరిజన ప్రతినిధులు ఇప్పటినుంచే మ్యూజియానికి సంబంధించిన కళాఖండాల గురించి ప్రతి గ్రామంలో తెలిసే విధంగా ప్రత్యేక శ్రద్ధ చూపెట్టాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో డేవిడ్‌రాజు, డీడీ మణెమ్మ, ఈఈ చంద్రశేఖర్, ఎస్వో భాస్కర్, ఏసీఎంవో రమణయ్య పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ నేతలపై దాడులు హేయం

**బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు**

ఖమ్మంటౌన్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): సమస్యలపై ప్రశ్నిస్తున్న బీఆర్‌ఎస్ నేతలపై దాడులు చేయటం హేయమని, వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పేర్కొన్నారు. చంద్రుగొండ మండలం బెండాలపాడులో నాలుగు పథకాల అమలుపై ఆదివారం జరిగిన సభలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడి, ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్‌ఎస్ నాయకుడు కొడెం రవిని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి తాతా మధుసూదన్ సోమవారం పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపికపై ప్రశ్నించిన బీఆర్‌ఎస్ నాయకులపై కాంగ్రెస్ నేతలు దాడిచేయటం సిగ్గు చేటన్నారు. వీటిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు దాడులకు, అక్రమ కేసులకు భయపడవద్దని, జిల్లా పార్టీ వారికి అండగా ఉంటుందన్నారు. రవిపై దాడి చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, వారికి శిక్ష పడేంత వరకు తమ పోరాటం ఆగదని తాతా మధుసూదన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంరూరల్ మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకులు మేడా మోహన్‌రావు, గొట్టిముక్కల శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.



రవిని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

## తక్కువ వయస్సులోనే పది.. అనుమతి తప్పనిసరి

- పరీక్షల అనుమతి కోసం దరఖాస్తులు
- జిల్లాలో 306 మంది విద్యార్థులకు ప్రత్యేక అనుమతులు జారీ
- 2025 మార్చిలో జరిగే వార్షిక పరీక్షలకు అనుమతి

ఖమ్మం ఖానాపురం హవేలి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి చదవాలంటే కనీసం 14ఏళ్ల ఉండాలి. కానీ కొందరు విద్యార్థులు తక్కువ వయస్సులోనే పదో తరగతి చదువుతుంటారు. ఇలాంటి వారు పదో తరగతి ఫైనల్ పరీక్షలు రాయాలంటే అనుమతి తీసుకోవాలి. 2025 మార్చిలో జరగబోయే పదో తరగతి పరీక్షల కోసం జిల్లాలో ప్రభుత్వ ప్రవేటు పాఠశాలలు మొత్తం 424. అందులో మొత్తం 16,421 మంది విద్యార్థులు 2025 పదోతరతి వార్షిక పరీక్షలకు హాజరుకానున్నారు. వారిలో 306 మంది వయసు తక్కువ ఉన్న విద్యార్థులు ప్రత్యేక అనుమతితో పరీక్షలకు హాజరుకానున్నట్లు జిల్లా విద్యాశాఖ తెలిపింది. వీరంతా ప్రభుత్వం నుంచి పరీక్షల కోసం ప్రత్యేక అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారు. కాగా వీరిలో 305 గురికి జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతి ఇవ్వగా, ఒక్కరికి మాత్రం ఎస్‌ఎస్‌సీ బోర్డు డైరెక్టర్ నుంచి అనుమతి తీసుకున్నారు. ఏడు, ఎనిమిది తరగతులు చదవాల్సిన వయసులోనే వారు పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఇందు కోసం విద్యాశాఖ అధికారుల నుంచి ప్రత్యేక అనుమతి తీసుకున్నారు. మార్చి-2025లో ప్రారంభమయ్యే వార్షిక పరీక్షలను ప్రత్యేక అనుమతితో రాయబోతున్నారు. వచ్చే మార్చి పరీక్షలు రాయాలంటే 2024-ఆగస్టు31నాటికి14ఏళ్ల నిండి ఉండాలి. జిల్లా వ్యాప్తంగా పలువురు విద్యార్థులు 12సంవత్సరాల వయసు వారూ అధిక సంఖ్యలో ఉంటున్నారు. ఇలాంటి వారు ప్రభుత్వ పాఠశాలల్లో చదివుతుంటే.. ఏడాదిన్నర వయసు తక్కువ ఉంటే జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతి సరిపోతుంది. రెండేళ్ల వయస్సు తక్కువైతే..ప్రభుత్వ పరీక్షల విభాగం(ఎస్‌ఎస్‌సీ బోర్డు)డైరెక్టర్ అనుమతి కావాలి. ఇక ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులైతే ఏడాదిన్నర వరకు డీఈవో, రెండేళ్ల వరకు ఎస్‌ఎస్‌సీ బోర్డు డైరెక్టర్ అనుమతి తీసుకోవాలి. అంతకు మించితే విద్యాశాఖ కార్యదర్శి నుంచి అనుమతి తీసుకోవాల్సిఉంటుంది.

**మార్చి 21 నుంచి పదోతరగతి వార్షిక పరీక్షలు**

పదోతరగతి వార్షిక పరీక్షలు 2025 మార్చి 21 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మొత్తం 424. ఆ పాఠశాలల నుంచి మొత్తం 16,421 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. మార్చి 21న ఫస్ట్ ల్యాంగ్వేజ్, 22న ఆంగ్లం, 24న గణితం, 26న ఫిజిక్స్, 29న, బయోలజీ, ఏప్రిల్ 2న సాంఘీకశాస్త్రం, ఏప్రిల్ 3న ఒకేషనల్ పేపర్ 1 బాషా పరీక్ష, ఏప్రిల్ 4న ఒకేషనల్ పేపర్ 2 భాషా పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30లకు, సైన్స్, ఒకేషనల్ పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నారు.

### కండోనేషన్ తీసుకోవాలి

14సంవత్సరాల వయస్సు తక్కువగా ఉన్న వారు విద్యాశాఖ నుంచి కండోనేషన్ (ప్రత్యేక అనుమతి)తీసుకోవాలి. రెండు సంవత్సరాల వరకు అనుమతి ఉంటుంది. అంతకంటే తక్కువగా అంటే 12ఏళ్లకంటే తక్కువగా ఉంటే అనుమతి తిరస్కరించి పరీక్షలకు అనుమతించరు. దీనికి గాను ప్రభుత్వంప్రత్యేక అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.

### పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య

గత మూడేళ్ల నుంచి పదోతరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల్లో 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల విద్యార్థుల సంఖ్య ఏడాది, ఏడాదికి పెరుగుతూ వస్తుంది. 2022-23 విద్యా సంవత్సరంలో 195 మంది విద్యార్థులు ఉండగా, 2023-24 విద్యా సంవత్సరంలో 222 మంది, 2024-25 విద్యా సంవత్సరంలో 306 మంది విద్యార్థులు ప్రత్యేక అనుమతితో పరీక్షలకు హాజరు అవుతున్నారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి కేంద్ర ప్రభుత్వ నూతన విద్యా విధానం అమల్లోకి వస్తే తప్పని సరిగా వయస్సును బట్టే విద్యార్థుల చదువు కొనసాగనుంది.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



మాట్లాడుతున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

(5వ పేజీ తరువాయి)

'తుమ్మల అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే తుమ్మల' అని కొనియాడారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒక రైతు వ్యవసాయశాఖ మంత్రిగా ఉంటే ఎలాంటి అద్భుత ఫలితాలు ఉంటాయో తుమ్మల ద్వారా నిరూపితమైందన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన రైతు కూలీలకు 'ఇందిరమ్మ భరోసా' కల్పించారని హర్షం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం ఏఎంసీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు, వీవీపాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదాబాబు, కాంగ్రెస్ నాయకులు సంక్రాంతి నాగేశ్వరరావు, సామినేని ముత్తయ్య, ముప్పారపు ఉపేందర్‌రావు, పత్తిపాటి వీరయ్య, లావూరి లక్ష్మయ్య, జొహ్వాజు మస్తాన్, సామినేని సైదులు, గుండే అధినారాయణ, నాగరాజు, మందా శ్రీను, చేతుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### ప్రజల ప్రశ్నలు.. సమాధానాలు

అల్లీపురం పంచాయతీ నుంచి ఖమ్మం నగరంలో విలీనం కావటంతో పదేళ్లుగా తమకు ఇంటి నెంబర్లు, విద్యుత్ మీటర్లు, కొత్త ఇంటికి పర్మిషన్లు రావటం లేదని రైతులు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన తుమ్మల ప్రజలు అడిగిన ప్రతి ప్రశ్నకు ఆర్డీవో, విద్యుత్‌శాఖ డీఈ, మిషన్‌భగీరథ ఎస్‌ఈతో నేరుగా మాట్లాడించారు. ఫోన్‌లో కేఎంసీ కమిషనర్ అభిషేక్ ఆగస్త్యతో మాట్లాడారు. విలీన గ్రామాల డివిజన్లలో ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి ఇంటి నెంబర్లు, విద్యుత్ మీటర్లు, పర్మిషన్లు, తాగునీటి కుళాయి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

### పూర్వపు వీఆర్వోలను

# నేరుగా విధుల్లోకి తీసుకోవాలి

- కొత్తవారికి మాత్రమే పరీక్ష ద్వారా ఎంపిక చేయాలి
- 'ఆంధ్రజ్యోతి'తో వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేంద్రరావు



ఖమ్మం కలెక్టరేట్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) :గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కా నుంది. ఇందుకోసం ప్రభుత్వం ఇప్పటికే క్షేత్రస్థాయిలో కసరత్తు దాదాపుగా పూర్తిచేసింది. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒకరి చొప్పున అధికారులను నియమిస్తున్నట్లు భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. గత ప్రభుత్వం వివిధ శాఖల్లోకి బదలాయించిన వీఆర్వో, వీఆర్ఏలకు వీఎల్‌వోలుగా అవకాశం కల్పిస్తోంది. ఈ మేరకు ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులను స్వీకరించింది. అయితే పూర్వపు వీఆర్వోలను నేరుగా మళ్లీ రెవెన్యూశాఖలోకి తీసుకోవాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేంద్రరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొత్తగా తీసుకునే వారికి మాత్రమే పరీక్ష ద్వారా ఎంపిక చేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 'ఆంధ్రజ్యోతి'కి ఆయన తెలిపిన వివరాలు ఆయన మాటల్లోనే...!

### రెండున్నర దశాబ్దాలు పనిచేశాం..!

రాష్ట్ర వ్యాప్తంగా 5139 మంది వీఆర్వోలు పనిచేశారు. గత ప్రభుత్వం అర్థాంతరంగా వీఆర్వోల వ్యవస్థను రద్దుచేయడంతో వీఆర్వోలను అప్రధాన్యమైన పోస్టుల్లో అశాస్త్రీయంగా సర్దుబాటు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం వీఆర్వోలకు పరీక్షల ద్వారా ఎంపిక చేయడాన్ని పునరాలోచించుకోవాలి. వీఆర్వోలుగా రెండున్నర దశాబ్దాలు పనిచేశాం. రెవెన్యూ చట్టాలపై పూర్తి అవగాహన ఉంది. సీపీసీ, సీఆర్‌పీసీ, ఇండియన్ ఎవిడెన్స్, సర్వే ట్రైనింగ్, ఎకౌంట్ టెస్ట్ 1,2,3 ఉత్తీర్ణులై ఉన్నారు. ఆ నాడు విధుల్లో చేరే నాటికే అప్పటి నిబంధనల ప్రకారం రాత మౌఖిక పరీక్ష పూర్తి చేసిన తర్వాతే అర్హులను ఎంపిక చేసింది. ఇప్పుడు కొత్తగా రాత పరీక్షలు నిష్ణాతులను తీసుకుంటా, డిగ్రీ అర్హత అంటూ ప్రభుత్వం అనడం అభ్యంతరకరంగా ఉంది. సర్దుబాటు చేసిన ప్రతి వీఆర్వోని ఎలాంటి షరతులు లేకుండా విధుల్లోకి నేరుగా తీసుకోవాలి.

### సర్వీసును కోల్పోయాం..!

గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో 25 ఏళ్ల సర్వీస్ ఉన్న వీఆర్వోలు అప్రధానమైన పోస్టుల్లో సర్దుబాటు చేశారు. జూనియర్ అసిస్టెంట్లుగా దిగువస్థాయి పోస్టుల్లో, అటెండర్లుగా, కామాటి, వాచ్‌మెన్లుగా వంటకుక్‌లుగా మహిళా జీబు డ్రైవర్లుగా రికార్డు కీపర్లుగా వార్డు అధికారులుగా అశాస్త్రీయమైన పద్ధతుల్లో సర్దుబాటు చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కార్పోరేషన్లలో గురుకులాల్లో జీసీసీల్లో సర్దుబాటు చే యడం వలన సర్వీసు మొత్తాన్ని కోల్పోతున్నాం. ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులమైన వీఆర్వోలకు స్కేంల్లో వేతనాలు చెల్లించే దీన స్థితికి దిగజార్చారు. ఫలితంగా ఆర్థిక పరిస్థితులను తట్టుకోలేని ఎంతో మంది వీఆర్వోలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 20 నుంచి 35 సర్వీసును, పదోన్నతులను కోల్పోవాల్సి వస్తోంది.

**ఉమ్మడి జిల్లాను యూనిట్‌గా తీసుకుని...!**

రాష్ట్ర వ్యాప్తంగా పూర్వపు వీఆర్వోలను ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా తీసుకుని ప్రభుత్వం కౌన్సిలింగ్ చేపట్టి పోస్టింగులు కల్పించాలి. ఒంటరి మహిళ, స్పౌజ్, మెడికల్ ఇబ్బందులున్నవారికి ప్రాధాన్యంను కల్పించి కౌన్సిలింగ్ నిర్వహించి ప్రభుత్వం పోస్టింగులు కల్పించాలి. గ్రామాల్లో రెవెన్యూ పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావాలంటే భూసమస్యలు, త్వరితగతిన పరిష్కారం కావాలంటే గ్రామస్థాయిలో వీఎల్వోలు (వీఎల్‌వో), సెక్టారు స్థాయిలో 5 గ్రామాలకు ఒక ఎస్‌ఎల్‌వో (సీనియర్ అసిస్టెంట్ స్థాయి), మండల స్థాయిలో ఎంఎల్‌వో ( డీటీ స్థాయి ) అధికారులను నియమిస్తే పరిపాలన ప్రభావవంతంగా పరిపాలన శాస్త్రీయంగా జరుగుతుందని మా అభిప్రాయం. వీరందరికీ డిజిటల్ లాగిన్ సౌకర్యాన్ని కల్పించడంతో పాటు ఆన్‌లైన్ దరఖాస్తు విధానాన్ని అమలు చేస్తే ఎక్కడా ఏలాంటి అవినీతికి ఆస్కారం ఉండదనేది మా డిమాండ్. గ్రామరెవెన్యూ పాలనను తీసుకురావాలన్న యోచనతో ఉన్న ప్రభుత్వం ఈ అంశాలను పరిగణలోకి తీసుకోవాలి.

## పింఛన్ ఇచ్చి ఆదుకోరూ..



కారేపల్లి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): కళ్లు కూడా కనిపించని వృద్ధుడిని, అధికారులు పించన్ ఇచ్చి తనని ఆదుకోవాలని మండల పరిధిలోని గాంధీనగరం గ్రామానికి చెందిన ఈసాల నాగయ్య(పగడయ్య)కోరుతున్నాడు. 91ఏళ్ల వచ్చిన నేటికి అధికారులు పింఛన్ మంజూరు చేయలేదని వాపోతున్నాడు. తనకు వృద్ధాప్య పెన్షన్‌కాని, దివ్యాంగుల పెన్షన్ గాని మంజూరు చేయాలని అనేకమార్లు మండల కార్యాలయల చుట్టు తిరిగిన ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వాలు మారిన తనలాంటివారికి న్యాయం జరగడంలేదని నాగయ్య రోధిస్తు తెలిపాడు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తనకు పించన్ మంజూరుచేయాలని వేడుకుంటున్నాడు.

## చింతగుప్పలో బీఎస్‌ఎన్‌ఎల్ సిగ్నల్ కష్టాలు

దుమ్ముగూడెం జనవరి 27 (ఆంధ్రజ్యోతి): మారుమూల ప్రాంతం చింతగుప్ప బీఎస్‌ఎన్‌ఎల్ మొబైల్ టవర్ పరిధి వినియోగదారులు సిగ్నల్ సమస్యతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వసంస్థకు చెందిన నెట్‌వర్క్ కావడంతోపాటు, ఇతర నెట్ వర్క్‌లతో పోలిస్తే రీచార్జ్ ధరలు తక్కువని భావించిన పలువురు ఆదివాసీలు ఇతర నెట్ వర్క్‌ల నుంచి బీఎస్‌ఎన్‌ఎల్‌కు మారారు. ఐతే కొద్ది రోజులుగా వాయిస్ కాలింగ్ సిగ్నల్ సరిగ్గా లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. మంచిగా ఉన్న ప్రైవేట్ నెట్‌వర్క్ నుంచి బీఎస్‌ఎన్‌ఎల్‌కు ఎందుకు మారామా అని తలలు పట్టుకుంటున్నారు. సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయమై బీఎస్‌ఎన్‌ఎల్ ఏఈను వివరణ కోరగా టవర్ ఇంకా ట్రయిల్ దశలోనే ఉందన్నారు. నెట్‌వర్క్ విభాగానికి సమాచారం ఇచ్చి సమస్యను పరిష్కరించేలా చూస్తామన్నారు.

# తెలంగాణలో టీడీపీ బలపడుతోంది

- వచ్చే ఎన్నికల్లో ప్రధాన పాత్ర
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు


మాట్లాడుతున్న టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు

ఇల్లెందుటౌన్,జనవరి27(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో టీడీపీ రోజురోజుకు బలపడుతుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ కార్డులను అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన నియోజకవర్గ సమావేశంలో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ఎంతో ఆలోచించి పని చేస్తోందని, అందులో భాగంగానే సభ్యత్వ బీమాను పెంచినట్లు ప్రకటించారు. కోటికిపైగా సభ్యత్వాలు పూర్తి చేసుకుని ముందుకు సాగుతోందని వెల్లడించారు. గతంలో కంటే మెరుగ్గా సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. తెలంగాణలో టీడీపీ క్రియాశీలకంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. రానున్న కాలంలో బలమైన శక్తిగా ఎదుగుతుందని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో ప్రధాన ప్రాతపోషిస్తుందని చెప్పారు. ఇల్లెందు నియోజకవర్గంలో ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో సభ్యత్వాలు గతం కంటే పదిరెట్లు ఎన్నడూ లేని విధంగా భారీస్థాయిలో జరుగుతున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ వంశీని అభినందించారు. చంద్రబాబు నాయుడు, ఎన్టీఆర్ చేసిన అభివృద్ధి ఈ రోజుకు గ్రామాల్లో కనిపిస్తోందని గుర్తు చేశారు. పార్టీకోసం కష్టపడి పని చేస్తున్న వారికి గౌరవప్రద స్థానాలు దక్కుతాయని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్‌రావు, ఇల్లెందు నియోజకవర్గ నాయకులు ముద్రగడ వంశీ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందవత్ రమేష్‌బాబు, సీనియర్ నాయకులు ప్రేమ్‌చంద్‌వ్యాస్, చిలిమెల బాబు, శ్యాంతివారి, కాలి నర్సన్న పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన నీటిపారుదలశాఖ ఈఈ

మున్నేరు గోడల నిర్మాణాలు పరిశీలన

ఖమ్మంకలెక్టరేట్,జనవరి27: ఖమ్మం జిల్లా నీటిపారుల శాఖ ఈఈ ఓవీ రమేష్ బాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా కార్యాలయం సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఖమ్మం నగరంలో మున్నేరు రక్షణ గోడల నిర్మాణపు పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్ఈ మంగళపూడి వెంకటేశ్వరరావు వీటినిర్మాణాలపై వివరించారు. ఈ సందర్భంగా పనులను నాణ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డీఈలు రమేష్‌కుమార్, మన్మధరావు తదితరులున్నారు.

## చదువుతోనే అభివృద్ధి

విశ్రాంతి ఐఏఎస్ విద్యాసాగర్


మాటాడుతున్న విద్యాసాగర్

కొత్తగూడెంటౌన్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): చదువుతోనే అభివృద్ధి సాధ్యమని విశ్రాంతి ఐఏఎస్ అధికారి ఎ.విద్యాసాగర్ పిలుపునిచ్చారు. సోమవారం కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ అనే సెమినార్‌కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా చదువుల పట్ల ఆసక్తి పెంచుకోవాలని కోరారు. సమాజానికి రోల్‌మోడల్‌గా మారాలంటే విద్య ద్వారనే సాధ్యమవుతుందని, అందివచ్చిన అవకాశాలను సద్వినియోగపర్చుకోవాలని కోరారు. గిరిజన సంక్షేమం, సంక్షేమ హస్టళ్లను మెరుగుపర్చేందుకు శ్రమించినట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గురుకుల పాఠశాలల్లో అనేక మంది విద్యార్థులు ఉన్నతంగా ఎదిగారని అదిఎంతో తనకు సంతృప్తిని ఇచ్చిందన్నారు. అనంతరం సింగరేణి సంస్థ చైర్మన్ అండ్‌మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన తాను ఎంతో కష్టపడి ఐఆర్ఎస్ అధికారిగా సేవలు అందిస్తున్నానని తెలిపారు. పుస్తక పఠనం ద్వారానే విషయ పరిజ్ఞానాన్ని పెంచుకునే అవకాశం ఉందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీబీసీ మైనార్టీ విద్యార్థి సంఘం కార్యదర్శి కోటా శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సెమినార్‌కు పట్టణంలోని పలుకళాశాలల విద్యార్థులు హాజరయ్యారు.

# వంతెన పనుల ప్రారంభం ఎన్నడో?

- శంకుస్థాపనలు చేసి పది నెలలు గడిచినా.. మొదలు కాని వైనం
- టెండరు ప్రక్రియలో జాప్యం.. బండలరేవు వాగుతో గిరిజన రైతులకు తప్పని కష్టాలు..


సూరారంలోని బండలరేవు వాగుపై నిర్మించాల్సిన వంతెన ప్రదేశం ఇదే

జూలూరుపాడు, జనవరి27 (ఆంధ్రజ్యోతి): ఆ వాగు అవతల వందలాది మందికి చెందిన వేల ఎకరాల పంట భూములున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే చాలు.. వాగు అవతలి పొలాలకు వెళ్లాలంటే ఆ గ్రామాల రైతులు ఇబ్బందుల పడాల్సిందే. ఏదోవిధంగా వాగు దాటి పొలాలకు వెళితే.. వర్షం పడినా.. వాగు ఉధృతి పెరిగినా.. ఇంటికి వెళ్లలేరు. ఇవతలి వైపే ఉండాలి. ఇది వర్షాకాలంలో సూరారం గ్రామ రైతుల వాగు కష్టాలు.. మండలంలోని గిరిజన గ్రామమైన సూరారం అటవీ ప్రాంతంలో ఉంది. ఈ గ్రామంలోని గిరిజన రైతుల సాగు భూములు సుమారు 3వేల ఎకరాలు గ్రామ సమీపంలోని బండలరేవు(ఎర్ర)వాగు అవతలవైపు ఉన్నాయి. సాగు చేసిన పంటను ఇంటికి తెచ్చుకునేందుకు వాగు అడ్డు ఉండటంతో వారు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. బండలరేవు వాగుపై వంతెన నిర్మాణం కోసం రైతులు పలుమార్లు ఆందోళనలు చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నారు. చివరకు 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించగా.. అధికారులు, ప్రజాప్రతినిధులు కదలి వచ్చి ప్రజలు, రైతులను సముదాయించారు. వాగుపై వంతెన నిర్మాణం చేపడతామని హామీ ఇవ్వడంతో ఎన్నికల్లో వారు పాల్గొన్నారు. ఆతర్వాత వంతెన నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరయ్యాయి. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ గతేడాది మార్చిలో పార్లమెంట్ ఎన్నికలకు ముందు వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలను ఐటీడీఏకి అప్పగించారు.

**15రోజుల్లో పనులు ప్రారంభిస్తాం**
**మధు, ఐటీడీఏ డీఈ**

బండలరేవు వాగు వంతెన నిర్మాణానికి సంబంధించిన పనులను 15 రోజుల్లో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం. టెండరు పక్రియ పూర్తికాకపోవడంతో పనులను ప్రారంభించలేకపోతున్నట్లు తెలిపారు.

**టెండరు ప్రక్రియలో జాప్యం.. ప్రారంభానికి నోచుకోని పనులు**

వంతెనకు శంకుస్థాపన చేసి పది నెలలు గడిచినా పనులు ప్రారంభం కాకపోవడంతో రైతుల్లో నిరాశ అలుముకుంది. టెండరు ప్రక్రియ పూర్తికాకపోవడంతో పనులు చేపట్టడంలో జాప్యం జరుగుతుందని అంటున్నారు. టెండరు ప్రక్రియ పూర్తయి ఎప్పుడు పనులు ప్రారంభమవుతాయో.. తెలియని పరిస్థితి నెలకొంది. నిధులు మంజూరైనా పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయోతెలియని పరిస్థితి ఉంది

**పొలాలకు వెళ్లాలంటే ఇబ్బందులు**
**బి.హరిలాల్ రైతు సూరారం**



పొలాలకు వెళ్లాలంటే రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు ఎన్నో ఏళ్ల నుంచి ఇవే కష్టాలు ఎదుర్కొంటున్నాం. ప్రభుత్వం నిధులను మంజూరి చేసి పది నెలలు గడిచిన పనులు మొదలుపెట్టకుండా జాప్యం చేయడం తగదు. పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి.

**పనుల్లో జాప్యం తగదు**
**మందెరకల రాములు రైతు సూరారం**



వంతెన నిర్మాణ పనుల్లో జాప్యం చేయటం తగదు. వంతెన నిర్మాణానికి ప్రభుత్వం నిధులను మంజూరి చేయటంతో తమ కష్టాలు త్వరలోనే తీరతాయని రైతులందరూ సంబరపడ్డారు.కాని పనులు ప్రారంభించకపోవడం నిరాశకు గురి చేస్తుంది.

## ఖమ్మం డీఈవోపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ఖమ్మంఖానాపురంహవేలి,జనవరి27(ఆంధ్రజ్యోతి): ఖమ్మంజిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ కొంతకాలంగా అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని,బదిలీల్లో, కౌన్సెలింగ్‌లో నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటున్నారని జిల్లా టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గతవారంలో జిల్లాకు 36మంది స్పౌజ్‌ఉపాధ్యాయులు, 45 మంది పరస్పర బదిలీల్లో ఖమ్మం జిల్లాకు వస్తే నేటికీ వారికి నియామక ఉత్తర్వులు ఇవ్వకుండా తత్సారం చేస్తున్నారని పేర్కొన్నారు. అన్నిజిల్లాలో ఇప్పటికే సంబంధిత ఉపాధ్యాయులు విధుల్లో చేరారని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో నేటికీ ఆ ఫైలు కలెక్టరేట్‌కు అందజేయటంలో డీఈవో జాప్యంచేస్తున్నారని అన్నారు. కౌన్సెలింగ్ లేకుండానే నేరుగా ఖాళీలను భర్తీ చేసేందుకు సిద్ధమైనట్లు ఆరోపించారు. 16 మంది ఉపాధ్యాయులు ప్రమోషన్ వద్దని రివర్షన్ వచ్చిన వారికీ హెచ్‌ఆర్‌ఏ స్థానాల్లో కాకుండా రాత్రికిరాత్రే 17శాతం హెచ్‌ఆర్‌ఏ స్థానాల్లో పోస్టింగ్‌లు ఇచ్చి అక్రమాలకు పాల్పడ్డాడని టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ పేర్కొన్నారు. అవకతవకలకు పాల్పడుతున్న డీఈవో సోమశేఖర శర్మపై విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# కేఎంసీకి సొంత నర్సరీ

- ఎన్ఎస్‌పీలో 36 కుంటలు కేటాయింపు


కేఎంసీ ఉద్యాన అధికారికి స్థల నియామకం పత్రం అందిస్తున్న రెవెన్యూ అధికారులు

ఖమ్మంసంక్షేమవిభాగం, జనవరి27 (ఆంధ్రజ్యోతి): ఇప్పటి వరకు మొక్కల కొనుగోలుకు ప్రైవేట్ నర్సరీలపై ఆధారపడిన ఖమ్మం నగర పాలక సంస్థకు ఇకపై ఆ సమస్య తప్పింది. సొంత నర్సరీల ద్వారా మొక్కల పెంపకాన్ని చేపట్టేందుకు స్థలాన్ని కేటాయించటంతో నాణ్యమైన మొక్కలతో ఖర్చు తగ్గనున్నది. ఫలితగా ఖమ్మం నగర పాలక సంస్థకు రూ. లక్షల వ్యయ భారం తగ్గనుంది. ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో రాపర్తినగర్, ఎన్టీఆర్ సర్కిల్, బల్లేపల్లి రోడ్డు, శ్రీశ్రీ సర్కిల్, విజయకాలేజీ, సమీకృత కలెక్టరేట్, పాతబస్టాండ్, జెడ్పీసెంటర్, కాల్వొడ్డు, ప్రకాశ్‌నగర్ వరకు డివైడర్లు, పార్కులు ఉన్నాయి.అయితే వాటిలో మొక్కలు నాటేందుకు ఒక్కోమొక్కను గతంలో రూ.510కు కొనుగోలు చేసేవారు.. ఇటీవల కమిషనర్ అభిషేక్ అగస్త్య ఒక్కో మొక్కను రూ.310కు కొనుగోలు చేయించారు. ప్రతీసంవత్సరం మొక్కలు కొనుగోలకు కేఎంసీపై రూ.లక్షల వ్యయ భారం పడుతుంది. దీంతో ఖమ్మం నగర పాలక సంస్థకు సొంతంగా నర్సరీలు ఉంటే బాగుంటుందని కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆలోచన చేశారు. సొంత నర్సరీలకు ప్రభుత్వ స్థలాలు ఉంటే నిర్వాహణ భారం తగ్గుతుందని, లీజు ఒప్పందాల సమస్యలుండవని కార్యాచరణ చేశారు. ఈ మేరకు ఖమ్మం నగర పాలక సంస్థ నుంచి ప్రభుత్వ స్థలం కావాలంటూ కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు లేక పంపారు. స్పందించిన కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఖమ్మంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో 36 కుంటల స్థలాన్ని కేఎంసీ నర్సరీలకు కేటాయించారు. సోమవారం ఖమ్మం అర్బన్ రెవెన్యూశాఖ అధికారులు కేఎంసీ ఉద్యాన అధికారి బెల్లం రాధికాకు స్థల కేటాయింపు పత్రాలను అందించారు. దీంతో ఇక కేఎంసీకి సొంత నర్సరీ ప్రారంభం కానుంది.

## కాల్వలో పడి యువకుడి దుర్మరణం


వెంకటేశ్వరరావు

వైరా, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు కాల్వలో పడి వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన ఖమ్మం జిల్లా వైరా మండలంలోని గొండ్లపాలెం గ్రామం వద్ద ఆదివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెనుగొలను గ్రామానికి చెందిన తోట వెంకటేశ్వరరావు(26) వైరా-నెమలి రోడ్డులో గొండ్లపాలెం గ్రామానికి సమీపంలో ఆదివారం రాత్రి సుమారు పదిన్నరగంటల సమయంలో రోడ్డుపైన కుక్కను తప్పించబోయి ద్విచక్రవాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న రిజర్వాయర్ ఎడమకాల్వలో పడిపోయాడు. దీంతో వెంకటేశ్వరరావు తలభాగం కాల్వగట్టు సిమెంట్ గైడ్‌వాల్‌కు బలంగా తగలడంతో కాల్వలో ప్రవహిస్తున్న నీటి ప్రవాహంలోనే దుర్మరణం చెందాడు.

ఏన్కూరు మండలంలోని సోములగడ్డలో ఉన్న తమ బంధువుల ఇంటికి వెంకటేశ్వరరావు ఒక ద్విచక్రవాహనంపై, మరో ఇద్దరు యువకులు వేరే బైక్‌పై బయల్దేరారు. ఆ ఇద్దరు యువకుల ద్విచక్రవాహనానికి ముందుగానే వెళ్తూ వెంకటేశ్వరరావు ఈ ప్రమాదానికి గురయ్యాడు. గొండ్లపాలెం దాటిన తర్వాత తమ ముందువెళ్తున్న వెంకటేశ్వరరావు ద్విచక్రవాహనం కన్పించకపోవడంతో ఆ యువకులు వెనుదిరిగి వెతుకులాడగా రోడ్డు పక్కన పడిపోయిన ద్విచక్రవాహనం కనిపించింది. వెంటనే రోడ్డుపైన వెళ్తున్న వారి సహకారంతో కాల్వలో వెతుకులాడగా సంఘటనాస్థలానికి కొద్దిదూరంలో అతడి మృతదేహం లభ్యమైంది. వైరా ఎస్ఐ వంశీకృష్ణ భాగ్యరాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మరణంలోనూ వీడని బంధం

- గుండెపోటుతో భార్య మృతి
- అనారోగ్యంతో రెండు రోజుల క్రితం భర్త మృతి


సోమయ్య, నాగమ్మ(ఫైల్)

మణుగూరు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): మూడు ముళ్ల బంధం మరణంలో కూడా వీడలేదు. భర్త చనిపోయిన రెండు రోజుల వ్యవధిలోని భార్య కూడా మృతి చెందిన సంఘటన పగిడేరు గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం..మండలంలోని పగిడేరు గ్రామానికి చెందిన కర్నె సోమయ్య (72) ఈ నెల 24న అనారోగ్యంతో మృతి చెందాడు. భర్త మరణాన్ని జీర్ణించుకోలేక రోధిస్తూ భార్య కర్నె నాగమ్మ(69) ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందింది. పట్టణ నాయకులు, న్యాయవాదులు పలువురు నాగమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ దంపతులకు ఆరుగురు సంతానం. కాగా నాలుగో కుమారుడు కర్నే రవి మణుగూరు కోర్టులో న్యాయవాదిగా పని చేస్తున్నారు. ఇలా రోజుల వ్యవధిలో తల్లిదండ్రులను కోల్పోవడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## వ్యక్తిపై కత్తితో దాడి

- వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

ఖమ్మంక్రైం, జనవరి27(ఆంధ్రజ్యోతి): పాత గొడవల నేపథ్యంలో ఓ వ్యక్తిపై కత్తితో దాడిచేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం.. నగరంలోని పాకబండబజార్‌కు చెందిన పస్తం కృష్ణ, పస్తం శ్రీకాంత్ అనేవారికి రాంప్రసాద్ అనే వ్యక్తికి కొంతకాలంగా పాతగొడవలున్నాయి. దీంతో ఈనెల 21న తన ఇంటిలో నిద్రిస్తున్న రాంప్రసాద్‌పై శ్రీకాంత్, కృష్ణలు కత్తులతో దాడిచేశారు. రాంప్రసాద్ కేకలు వేయడంతో స్థానికులు వచ్చేలోపే వారు అక్కడి నుంచి పరయ్యారు. కుటుంబసభ్యులు వెంటనే అతడిని నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ తరలించారు. కాగా దాడిలో రాంప్రసాద్‌కు తలకు తీవ్ర గాయం, కంటిపై తీవ్రగాయాలయ్యాయి. ఈవిషయంపై బాధితులు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈఘటనపై పోలీసులను సంప్రదించగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# పెద్దమ్మతల్లి పాలక మండలి నియామకం ఎన్నడు..?

- చైర్మన్ పదవి రేసులో మంత్రులకు చెందిన వర్గీయులు
- మెజార్టీ డైరెక్టర్ల కోసం సీపీఐ పట్టు


పెద్దమ్మతల్లి దేవస్థానం

పాల్వంచ రూరల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పేరొందిన పెద్దమ్మతల్లి ఆలయం పాలక మండలి నియామకం ఏడాది కాలంగా ఖాళీగా ఉంది. చైర్మన్ పీఠం కోసం రాష్ట్రమంత్రి అనుచరులు మధ్య పోటీ పెరిగింది. పాలక మండలి ఎన్నికపై సర్వత్ర చర్చసాగుతోంది. పాల్వంచ మండలం కేపీ జగన్నాథపురంలోని పెద్దమ్మతల్లి ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. 1961 నుంచి అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ వస్తోంది. ప్రతి గురు, ఆదివారాల్లో భక్తజన సందోహంతో నిండుతోంది. ప్రతి యేటా దసరా మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ. అభివృద్ధి దశలో ఈ ఆలయాన్ని 1985లో రాష్ట్ర దేవాదాయశాఖ పరిధిలో చేర్చారు. 2003లో అప్పటి తెలుగుదేశ ప్రభుత్వం పాలక మండలిని నియమించింది. తొలి దేవస్థానం చైర్మన్‌గా గంగిరెడ్డి సుందర్ రెడ్డి నియమితులయ్యారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆరుగురు చైర్మన్లు మారారు. గత ఏడాది కాలంగా ఇక్కడి ఆలయం చైర్మన్ పీఠం ఖాళీగా ఉంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నామినేటెడ్ పదవులు భర్తీ చేయకపోవడంతో పెద్దమ్మతల్లి పాలక మండలి పై కొందరు కాంగ్రెస్ నేతలు ఎన్నో ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తున్నారు. అమ్మవారికి సేవ చేసే భాగ్యం కోసం పాలక మండలి చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు కాంగ్రెస్ నేతలు పావులు కదుపుతున్నారు. రాష్ట్రమంత్రి శ్రీనివాసరెడ్డి వర్గీయులు ముగ్గురు గట్టి పోటీలో ఉన్నారు. వారి సీనియారిటీని పార్టీలో పని చేసిన నిబద్ధతను గుర్తించాలని అదిష్టానానికి మొరపెట్టుకున్నట్లు తెలిసింది. చైర్మన్ పదవి దక్కించుకునేందుకు తీవ్రంగా పోటీ పడుతున్నారు.

పెద్దమ్మతల్లి పాలకమండలిలో మెజార్టీ డైరెక్టర్లు సీపీఐకి కావాలని పట్టు పడుతున్నట్లు తెలుస్తోంది. చైర్మన్ పదవి కాంగ్రెస్‌లో ఎవరికి ఇచ్చుకున్న డైరెక్టర్లు మాత్రం ఆరుగురికి చాన్స్ ఇవ్వాలని ఆ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రతిపాదనను స్థానిక పార్టీ నాయకులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లారని సమాచారం. కొత్తగూడెం నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ ఉమ్మడిగా పోటీలో నిలిచి గెలుపొందడంతో ఇప్పుడు పెద్దమ్మతల్లి పాలక మండలి నియామకం ఇరుపార్టీలు జిల్లా నేతలకు సవాలుగా మారింది. ఈ సారి పాలక మండలిలో సీపీఐ పార్టీకి మెజార్టీ డైరెక్టర్లు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నేతలకు ప్రతిపాదన పంపినట్లు తెలిసింది. ఎమ్మెల్యే సాంబశివరవుకు గత అసెంబ్లీ ఎన్నికల్లో పాల్వంచ నుంచి మంచి ఆదరణ లభించింది. పాల్వంచలో మెజార్టీ ఓట్లు కూడా పొందారు. ఈ నేపథ్యంలో ఇక్కడ సీపీఐ పార్టీ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఆలయ కమిటీలో మెజార్టీ డైరెక్టర్ల కోసం పట్టుపడుతోంది.

## అండర్ -17 తెలంగాణ క్రికెట్ జట్టు కెప్టెన్‌గా వైష్ణవి



మణుగూరు/పినపాక, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి అండర్-17 బాలికల క్రికెట్ పోటీ ల్లో పాల్గొనే తెలంగాణ జట్టుకు పినపాక మండలం గడ్డంపల్లి గ్రామానికి చెందిన వైష్ణవిరత్నం ఎంపికైంది. వైష్ణవిరత్నం పినపాక జూనియర్ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతూ హైదరాబాద్‌లోని నెక్స్‌జెన్ క్రికెట్ అకాడమిలో శిక్షణ పొందుతూ ఉంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కెప్టెన్‌గా ఖమ్మం సర్ధార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఖమ్మం జట్టుకు ప్రథమస్థానం రావడం ద్వారా తెలంగాణ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైనట్లు ఖమ్మం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ నర్సింహమూర్తి తెలిపారు. పినపాక మండల విద్యార్థిని తెలంగాణ క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక కావడం పట్ల పినపాక జూనియర్ కళాశాల అధ్యాపకులు, మండల వాసులు అభినందనలు తెలిపారు. వైష్ణవి రత్న తండ్రి పోలెబోయిన అనీల్‌కుమార్ పీడీగా విధులు నిర్వహిస్తున్నారు.

## గంజాయి సేవిస్తున్న యువకుల అరెస్టు

పాల్వంచ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): గంజాయి సేవిస్తున్న యువకులను పాల్వంచ టౌన్ పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. పాల్వంచలోని వివిధ ప్రాంతాలకు చెందిన పవన్‌గోపి, ఇమ్రాన్, ప్రవీణ్, మీర్జా అహ్మద్, పాపోలు అరుణ్, ప్రశాంత్, దమ్మి దాసులు పాల్వంచ కేటీపీఎస్ కాంప్లెక్స్‌లోని పాడుబడిన క్వార్టర్‌లో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సేవిస్తున్నారు. సమాచారం అందుకున్న పాల్వంచ టౌన్ పోలీసులు అక్కడకు చేరుకుని గంజాయి సేవిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ప్రశాంత్, దమ్మి రాజులు పరారవగా, మిగిలిన వారిని స్టేషన్‌కు తరలించారు. వారివద్ద నుంచి సుమారు 550 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి, రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచినట్లు టౌన్ ఎస్ఐ సుమన్ తెలిపారు.

## లారీఢీకొని విద్యార్థికి గాయాలు

ఇల్లెందు టౌన్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఓవిద్యార్థిని లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పట్టణ సమీపంలోని జగదాంబగుంపునకు చెందిన బండ హర్షవర్ధన్ సింగరేణి ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. సోమవారం పాఠశాలకు సైకిల్‌పై వెళ్తుండగ మార్గమధ్యలో బొగ్గులారీ ఢీకొంది.

ఈ సంఘటనలో బాలుడికి తీవ్రంగా గాయపడడంతో ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఇల్లెందు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యక్తి ఆత్మహత్యాయత్నం

బోనకల్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో సోమవారం ఓ వ్యక్తి గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నల్లమోతు నాగేశ్వరరావు కిరాణం షాపుతో పాటు బెల్టు షాపు నడుపుతున్నాడు. గణతంత్ర దినోత్సవం రోజున మద్యం అమ్మకాలు జరుపుతున్నాడని, గ్రామంలోని కొందరు మధిర ఎక్సైజ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా సిబ్బంది తనిఖీలు చేయగా మద్యం దొరకకపోవడంతో వెళ్లిపోయారు.. మరుసటి రోజు కూడా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయని మరోసారి గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో ఖమ్మం ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు మరల తనిఖీలు చేశారు. ఈ క్రమంలో కొన్ని మద్యం సీసాలు దొరికాయి. తనిఖీలు చేస్తున్న క్రమంలో ఇంట్లో వస్తువులన్ని చిందరవందరగా పడి ఉండటంతో పాటు గ్రామంలో పలువురు బెల్టుషాపులు నడుపుతున్నా వారిని వదిలేసి తననే లక్ష్యంగా చేసి వరుసగా ఫిర్యాదులు, తనిఖీలు చేస్తున్నారని మనస్తాపం చెంది గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. 108 వాహనం ద్వారా ఖమ్మంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.







## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఎన్నిక

ఖమ్మంచర్చికాంపౌండ్, జనవరి27(ఆంధ్రజ్యోతి): ఖమ్మంనగరంలోని పాండురంగాపురం శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు బాణాల వెంకటాచారి, పెండోట సోమేశ్వరాచారి అధ్యక్షతన పాత కమిటీని రద్దు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా వల్లనాగుల కొండయ్యాచారి, ఉపాధ్యక్షుడిగా కొట్నాల ఉపేంద్రాచారి, తుంకోజు రామాచారి, కార్యదర్శిగా నర్సింగోజు కృష్ణమాచారి, కోశాధికారిగా మేడేపల్లి రమాదేవి, ప్రచార కార్యదర్శిగా చెన్నోజు దిగ్విజయాచారి, సహాయ కార్యదర్శిగా మడుపు శ్రీను, గౌరవాధ్యక్షులుగా దిగోజు భిక్షమయ్యలను నియమించారు.

## రైతుబజార్ కూరగాయల ధరలు

(కిలో ఒక్కంటికి రూపాయల్లో)

| | |
|---|---|
| టమాటా | 16 రూ. |
| వంకాయ | 38 |
| గుత్తి వంకాయ | 40 |
| బీరకాయ | 44 |
| పచ్చిమిర్చి | 34 |
| బెండకాయ | 44 |
| బెండకాయ | 38 |
| పొట్లకాయ | 48 |
| దోసకాయ | 34-44 |
| చిక్కుడు | 48 |
| నాటుచిక్కుడు | 100 |
| గోరుచిక్కుడు | 34 |
| క్యాబేజీ | 20 |
| దొండ | 44-50 |
| సొరకాయ | 18 |
| క్యారెట్ | 28 |
| క్యాప్సికం | 38 |
| ఆలుగడ్డ | 28 |
| ఉల్లిగడ్డ | 40-45 |
| కోడిగుడ్ల ట్రే (30 గుడ్లు) | 155 |
| కొత్తిమీర కట్ట | 20 |

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం మార్కెట్

## సినిమా CINEMA

నగరంలో చిత్రాలు..

| | |
|---|---|
| వినోద: | గేంచేంజర్ |
| శ్రీనివాస: | డాకూ మహరాజ్ |
| సాయిరాం: | పుష్ప 2 |
| కేపీఎస్: | హాంకాంగ్ వారియర్స్ |
| తిరుమల: | సంక్రాంతికి వస్తున్నాం |
| సినీగెలాక్సీ: | డియర్ కృష్ణా |

## డివిజన్ కార్పొరేటర్ సెల్‌నెంబర్

| | | |
|---|---|---|
| 1 | తేజావత్ హుస్సేన్ | 98485 29188 |
| 2 | మలీదు వెంకటేశ్వర్లు | 99497 01116 |
| 3 | మలీదు జగన్ | ............ |
| 4 | దండా జ్యోతిరెడ్డి | 98669 25591 |
| 5 | పల్లెబోయిన భారతి | 95538 53111 |
| 6 | నాగండ్ల కోటేశ్వరరావు | 90630 12222 |
| 7 | దొంగల సత్యనారాయణ | 81065 01875 |
| 8 | లకావత్ సైదులునాయక్ | 98483 81719 |
| 9 | షేక్ జాన్‌బీ | 77996 85786 |
| 10 | చావా మాధురి | 80968 64444 |
| 11 | సరిపూడి రమాదేవి | 99482 78404 |
| 12 | చిరుమామిళ్ల లక్ష్మీ | 98493 29742 |
| 13 | కొత్తపల్లి నీరజ | 98483 16224 |
| 14 | కూరాకుల వలరాజు | 99498 97577 |
| 15 | రావూరి కరుణ | 92466 63945 |
| 16 | మేడారపు వెంకటేశ్వర్లు | 99126 44608 |
| 17 | దనాల రాధా | 95504 04444 |
| 18 | మందడపు లక్ష్మీ | 98480 18571 |
| 19 | సీహెచ్ వెంకటనారాయణ | 98485 88233 |
| 20 | వీ ప్రశాంతలక్ష్మీ | 98856 92345 |
| 21 | ఆళ్ల నిరీశ | 99487 14489 |
| 22 | పల్లా రోశలీనా | 76599 87283 |
| 23 | షేక్ మక్బూల్ | 98482 38953 |
| 24 | కమర్తపు మురళీ | 98859 74455 |
| 25 | గోళ్ల చంద్రకళ | 99495 29273 |
| 26 | పునుకొల్లు నీరజ | 94901 45220 |
| 27 | దోడ్డా నాగేశ్వరరావు | 88970 28299 |
| 28 | గజ్జెల లక్ష్మీ | 97019 23269 |
| 29 | కొప్పెర సరిత | 98489 41843 |
| 30 | ముక్కల కమల | 98483 04794 |
| 31 | యర్రా గోపీ | 77020 00447 |
| 32 | జీనవాన్ సరస్వతి | 96764 86370 |
| 33 | తోటా ఉమారాణి | 99511 25339 |
| 34 | రుద్రగాని శ్రీదేవి | 98496 34889 |
| 35 | యల్లంపల్లి వెంకట్రావు | 83282 18768 |
| 36 | పసుమర్తి రామోహన్‌రావు | 98487 76665 |
| 37 | షేక్ ఫాతిమాజోహారా | 92465 55786 |
| 38 | ఆలియా | 98482 12872 |
| 39 | మాధురి ప్రసాద్ | 98485 32871 |
| 40 | దాదే అమృతమ్మ | 96666 74646 |
| 41 | కర్నాటి కృష్ణమూర్తి | 99082 90555 |
| 42 | పాకాలపాటి విజయనిర్మల | 85001 65089 |
| 43 | క్లైమెట్ | 98484 12449 |
| 44 | పాలేపు విజయ | 98669 25900 |
| 45 | బుడిగెం శ్రీనివాస్ | 93993 70776 |
| 46 | కర్నం వైష్ణవి | 99668 66937 |
| 47 | మాట్టేటి ఆరుణ | 94403 58041 |
| 48 | తోట గోవిందమ్మ | 98480 15948 |
| 49 | దుద్దుకూరి వెంకటేశ్వర్లు | 98484 20471 |
| 50 | రాపర్తి శరత్‌కుమార్ | 94940 43399 |
| 51 | శీలంశెట్టి రమా | 99492 28833 |
| 52 | బుర్రి వెంకటేశ్వర్లు | 99895 70941 |
| 53 | పగడాల శ్రీవిద్య | 94400 05558 |
| 54 | మిక్కిలినేని మంజు | 93969 66478 |
| 55 | మోతారపు శ్రావణి | 82975 49999 |
| 56 | పగిడిపల్లి రోహిణి | 98485 89580 |
| 57 | మహ్మద్ రఫీదాబేగం | 94901 88786 |
| 58 | దోరేపల్లి శ్వేత | 99639 07909 |
| 59 | బట్టిపోతుల లలితారాణి | 81878 71700 |
| 60 | బడ్డే నిరంజన్‌కుమార్ | 99667 72453 |

# ఆన్‌లైన్ తప్పిదాలను సరి చేయండి

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలి
- ప్రజా సమస్యలు త్వరగా పరిష్కరించాలి
- మేయర్ పునుకొల్లు నీరజ





ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీజ, మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం సంక్షేమ విభాగం, జనవరి 27(ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని, ఈ మేరకు ఆన్‌లైన్ తప్పిదాలు ఉంటే వాటిని అధికారులు వెంటనే సరిదిద్దాలని ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. ఖమ్మం నగర పాలక సంస్థ ప్రజావాణిలో మేయర్ పునుకొల్లు నీరజ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సంబంధిత కేఎంసీ అధికారులకు సిఫారసు చేశారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రైతుభరోసా పథకాల సర్వేకు రావాలని పదుల సంఖ్యలో ప్రజలు వినతిపత్రాలను అందించారు. ఇటీవల కేఎంసీలో ప్రజాపాలన, సమగ్ర కుటుంబ సర్వే ఆన్‌లైన్ చేసిన 300 మంది కంప్యూటర్ ఆపరేటర్లకు డబ్బులు చెల్లించాలని వారు మేయర్‌కు వినతిపత్రం అందించారు. రెండేళ్ల క్రితం ప్రకాశ్‌నగర్ వైకుంఠధామంలో పనిచేసిన కూలీలకు హైదరాబాద్‌కు చెందిన కాంట్రాక్టరు డబ్బులు ఇవ్వలేదని మేయర్‌కు ఫిర్యాదు చేశారు. ఖమ్మం నగరంలో అక్రమ కట్టడాలను తొలగించాలని, ప్రభుత్వ స్థలాలను కాపాడాలని ప్రజలు వినతి పత్రాలు అందించారు. ఆర్వో శ్రీనివాసరావు, పట్టణ ప్రణాళిక అధికారి వసుంధర, ఏవో శివలింగం, పారిశుధ్య పర్యవేక్షకులు సాంబయ్య పాల్గొన్నారు.

**ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి**
**అదనపు కలెక్టర్ శ్రీజ**

ఖమ్మం కలెక్టరేట్: ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతను ఇచ్చి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి

- 10న మాత్రలు వేయించాలి
- గ్రామాల్లో అవగాహన కల్పించాలి
- అదనపు కలెక్టర్ శ్రీజ సమీక్ష



సమీక్షిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ

ఖమ్మంకలెక్టరేట్,జనవరి27(ఆంధ్రజ్యోతి): నులి పురుగుల నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె కలెక్టరేట్ సమావేశ మందిరంలో నులిపురుగుల నివారణ, కుష్టు వ్యాధిగ్రస్తుల చికిత్స అంశాలపై సమీక్షించారు. ఫిబ్రవరి 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు వేయించాలన్నారు. నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటి వల్ల రక్త హీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండొచ్చన్నారు. జిల్లాలోని మొత్తం 3 లక్షల 11 వేల 317 మంది ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను వేయాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం, ప్రైవేట్ పాఠశాల, ప్రభుత్వ పాఠశాల జూనియర్ కళాశాలలకు నులి పురుగుల మాత్రలు ఏ పీహెచ్‌సీల నుంచి వెళ్లాలో మ్యాప్ చేసి పెట్టుకోవాలని సూచించారు. జనవరి 30న గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి కుష్టువ్యాధిపై అవగాహన కల్పించాలన్నారు. ఒంటిపై ఎలాంటి మచ్చలు ఉన్న వైద్యులను సంప్రదించాలనే అవగాహన ప్రజలకు కల్పించే దిశగా ఈ గ్రామ సభలు జరపాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్యశాఖఅధికారి బికళావతిబాయి, ఎయిడ్స్ లెప్రసీ నియంత్రణ అధికారి, అడిషనల్ డీఎంహెచ్‌వో. డా. వెంకటరమణ, డీఈవో సోమశేఖరశర్మ, డిడబ్ల్యూఓ కె. రాంగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

### కండువాలు కప్పిన మేయర్, డీసీసీ అధ్యక్షుడు



మేయర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

ఖమ్మంసంక్షేమవిభాగం, జనవరి27 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలోని 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మీవెంకన్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్, ఇతర పార్టీల నుంచి 40 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో చేరికల కార్యక్రమం నిర్వహించారు. మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎండీ జావీద్ కాంగ్రెస్‌లో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలను కప్పి స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు ప్రతీ ఇంటికి చేరుతున్నాయన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఎండీ పాషా, కాసనబోయిన సతీష్, వెంకన్న, చెరుకుమల్లి అంజిబాబు, అఫ్జల్, వీర్ల రమణ, నిమ్మల రామారావు, వెంకటేశ్వర్లు, పొట్లపల్లి ప్రసాద్, సుంకేసుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో 10 కుటుంబాల చేరిక**

కామేపల్లి: కామేపల్లి మండలం బర్లగూడేనికి చెందిన బీఆర్ఎస్ పార్టీ 10 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరాయి. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో సోమవారం ఈ చేరికలు జరిగాయి. ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈకార్యక్రమంలో రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గింజల నర్సింహరెడ్డి,మల్లిబాబు, నల్లమోతు లక్ష్మయ్య, సరిరాం, బాబు, ప్రేమ్, రాజేష్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

## ఐఎంఏ ఆధ్వర్యంలో 4న ఉచిత క్యాన్సర్ పరీక్షలు

ఖమ్మంకలెక్టరేట్, జనవరి27: ఫిబ్రవరి4 ప్రపంచ క్యాన్సర్ అవగాహనా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మంఐఎంఏ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితక్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు ఖమ్మంలోని అన్నిగైన కాలజీ హాస్పిటల్స్‌లో నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు కంభంపాటి నారాయణరావు తెలిపారు. గర్భకోశ,గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్‌కి సంబంధించి ఉచితంగా చూడనున్నట్లు తెలిపారు. అవసరమైన పరీక్షలపై తగ్గింపు ధరలలోనిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవలసినదిగా ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్లు కంభంపాటి నారాయణరావు, జగదీష్‌బాబు తెలిపారు.

## తెలంగాణకు లోకేష్ సమయం కేటాయించాలి

### లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్లపూడి రామారావు

ఖమ్మంలీగల్,జనవరి27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు చంద్రబాబు, లోకేష్ వారానికి రెండు రోజులు సమయం కేటాయించాలని ఆ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్లపూడి రామారావు కోరారు. ఈ మేరకు తెదేపా అగ్ర నాయకత్వానికి సోమవారం లేఖ రాశారు. ఏపీలో అత్యధిక మెజార్టీతో పార్టీ ఘనవిజయం సాధించటంలో లోకేష్ పాదయాత్ర కీలకమైందని, అందుకే ఆయనకు వెంటనే ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని అభిప్రాయం వ్యక్తంచేశారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో తెదేపా అధికారంలోకి రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని, ఆ దిశగా అగ్రనాయకత్వం కృషిచేయాలన్నారు. తక్షణమే తెలంగాణ తెదేపా అధ్యక్షుడిని నియమించాలని, అనుబంధ సంఘాలను ఏర్పాటుచేయాలని లేఖలో పేర్కొన్నారు.

## గుండెపోటుతో వృద్ధుడి మృతి

**కుమారుడికి ఇందిరమ్మ ఇల్లు రాలేదనే కారణమంటున్న కుటుంబ సభ్యులు**

ఖమ్మంరూరల్‌జనవరి27(ఆంధ్రజ్యోతి): మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన చాట్ల కృష్ణయ్య(62) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో తన కుమారుడి పేరు రాలేదని మనస్తాపంచెంది మృతిచెందాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. కృష్ణయ్య మృతదేహాన్ని సీపీఎం జిల్లా నాయకులు తమ్మినేని కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ సిద్దినేని కోటయ్యలు సందర్శించి మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

## ఉద్యోగోన్నతి పొందిన ఎస్ఐని అభినందించిన సీపీ

ఖమ్మంక్రైం, జనవరి27 (ఆంధ్రజ్యోతి): ఎస్ఐగా ఉద్యోగోన్నతి పొందిని జి. కృష్ణారావును పోలీసు కమిషనర్ సునీల్‌దత్ తన కార్యాలయంలో సోమవారం అభినందించారు. జిల్లాలో పలువిభాగాల్లో విధులు నిర్వహించిన కృష్ణారావు ఇటీవలే ఎస్ఐగా ఉద్యోగోన్నతిపొందారు.అదేవిధంగా ఆయన మహబాద్ జిల్లాకు బదిలీపై వెళ్తున్న నేపథ్యంలో సీపీ అభినందించారు. ఈకార్యక్రమంలో ఏడీసీపీ ప్రసాదరావు ఉన్నారు.



కృష్ణారావును అభినందిస్తున్న సీపీ సునీల్‌దత్

# ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు

ఖమ్మంరూరల్,జనవరి 26(ఆంధ్రజ్యోతి): గతఏడాది మున్నేరు వరదల్లో చిక్కుకున్న ప్రజలను కాపాడటంతో పాటు, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన ఖమ్మంరూరల్ తహసీల్దార్ పిల్లి.రాంప్రసాద్‌కు ఉత్తమ అధికారిగా అవార్డు అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ప్రశంసాపత్రం అందజేశారు. ఉత్తమ అవార్డు అందుకున్న తహసీల్దార్ రాంప్రసాద్‌ను కార్యాలయ సిబ్బంది, అన్ని రాజకీయపార్టీల నాయకులు అభినందించారు.

ఖమ్మంస్పోర్ట్స్‌నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో గ్రౌండ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న అన్నెం శ్రీనివాస్‌కు ఉత్తమసేవా అవార్డు లభించింది శ్రీనివాస్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. స్టేడియంలో 15ఏళ్లుగా కఠోర శ్రమతో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు.

నేలకొండపల్లి: చేతన ఫౌండేషన్ సీనియర్ వలంటీర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ముత్తినేని సురేష్‌కు ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందజేశారు. మున్నేరు వరదల సమయంలో నిరాశ్రయులైన వారికి చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్తినేని సురేష్ పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు.

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం ఎస్ఐ కూసుపుడి జగదీష్‌కు ఉత్తమ సేవా ప్రశంసాపత్రాన్ని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, సీపీ సునీల్‌దత్ అందజేశారు. గణతంత్ర దినోత్సవం రోజున ప్రశంసాపత్రం అందించారు.



అవార్డు అందుకుంటున్న తహసీల్దార్ రాంప్రసాద్



శ్రీనివాస్, ముత్తినేని సురేష్, ఎస్ఐ జగదీష్



ప్రశంసాపత్రం తీసుకుంటున్న సుజాత, ద్రౌపతి,సల్మా

## ఒప్పంద అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఖమ్మం ఖానాపురంహవేలి, జనవరి27(ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న ఒప్పంద ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కాకతీయ విశ్వవిద్యాలయ ఒప్పంద ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని పీజీ కళాశాల విలేకరుల సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేస్తామని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఏళ్ల తరబడి వివిధ విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్ట్, పార్ట్‌టైం, కన్సలెటెడ్ అధ్యాపకులుగా పని చేస్తున్న వారి సేవలపై తగిన నిర్ణయం తీసుకున్న తర్వాత నూతన పోస్టులు భర్తీ చేయాలని కోరారు. లేని పక్షంలో దశవారి ఆందోళనలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పేరెపల్లి కోటి, శ్యాంబాబు, వీరాంజనేయులు, రవిబాబు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల జీవన ప్రమాణాల పెంపునకు కృషి

**పీఆర్టీయూ టీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి**





ఖమ్మంఖానాపురంహవేలి,జనవరి27(ఆంధ్రజ్యోతి):ఉపాధ్యాయుల జీవన ప్రమాణాల పెంపుకు కృషి చేస్తానని పీఆర్టీయూ టీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని ఎన్ఎస్సీ ప్రభుత్వ పాఠశాలలో సాయంత్రం జరిగిన ఉపాధ్యాయుల సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ బి.మోహన్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పి వెంకటరెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యలమద్ది వెంకటేశ్వర్లు, ఆర్ రంగారావు, శేఖర్‌రావు పాల్గొన్నారు.

## మార్కెట్ పాలకవర్గానికి హోల్‌సేల్ కూరగాయల వ్యాపారుల అభినందన

ఖమ్మంమార్కెట్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, వైస్ ఛైర్మన్ తల్లాడ రమేష్‌ను పలువురు అభినందించారు. సోమవారం హోల్‌సేల్ కూరగాయల వ్యాపారుల సంఘం అధ్యక్షుడు తోట రామారావు ఆధ్వర్యంలో కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ హోల్‌సేల్ కమీషన్ వ్యాపారులు, ట్రేడర్లు ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి

తిరుమలాయపాలెం, జనవరి27(ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల అభివృద్ధికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో అభివృద్ధి చేస్తున్నట్టు జిల్లా కాంగ్రెస్ నాయకుడు రామసహాయం నరేష్ రెడ్డి, ఆత్మకమిటీ ఛైర్మన్ చావా శివరామకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని దమ్మాయిగూడెంలో రూ.20లక్షలతో చేపడుతున్న సీసీరోడ్డు పనులకు శంకుస్థాన చేశారు. మంత్రి శ్రీనివాసరెడ్డి నిధులతో మండలలోని అన్నిగ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, పత్తి నాగేశ్వరరావు,సుమన్‌రెడ్డి, షకీల్‌పాషా, పాల్గొన్నారు.

## ముగిసిన టేబుల్ టెన్నిస్ పోటీలు



ఖమ్మంస్పోర్ట్స్, జనవరి27(ఆంధ్రజ్యోతి): నగరంలోని నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో రెండురోజులుగా జరిగిన జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు ముగిశాయి. పోటీలలో జిల్లావ్యాప్తంగా సుమారు 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో ప్రతిభ చూపిన ఉజ్వల్, మోహిత్‌క్రిష్ణ, ఫైజల్‌అహ్మద్, జ్వలిత్, చార్విక్, యశ్వంత్, ధనుష్, అభిరామ్, సాయివర్షిత్, చరణ్, గౌరవ్, శ్రీయాన్, రోషన్ పతకాలు సాధించారు. బాలికల విభాగంలో సిరి, వంశిక, సాయిశివాని,శరణ్య, హర్షిత, లక్ష్మీహర్షిక, ఆరాధ్య, తన్మయశ్రీ, రక్ష, మేదాసంహిత, తారనిరెడ్డి, నిత్యాసాన్య, ఆరాధ్య పతకాలు సాధించారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలసాని విజయ్, సెక్రెటరీ కమ్ కోచ్ ఓలేటి సాంబమూర్తి, ఉపాధ్యక్షులు అనుముల శృతి, పిట్టల కామేశ్వరి, కోశాధికారి పరిటాల చలపతి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నేతకు నివాళి

తిరుమలాయపాలెం, .జనవరి27(ఆంధ్రజ్యోతి): మండల కాంగ్రెస్ నాయకుడు ఎర్రగడ్డ గ్రామానికి చెందిన గద్దల వెంకటయ్యకు సోమవారం వివిధ పార్టీల నేతలు ఘననివాళులర్పించారు. వెంకటయ్య ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడి మృతిచెందగా సోమవారం దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నేత తంబూరు దయాకరరెడ్డి,మాజీమంత్రి సంబాని చంద్రశేఖర్, ఆత్మకమిటీ ఛైర్మణ్ చావా శివరామకృష్ణ,జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బెల్లం శ్రీను, ఏఎంసీ డైరెక్టర్ నల్లమల ప్రసాద్, నల్లమల నిరన్ నివాళులర్పించారు.

## పీడీఎస్‌యూ పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మంటౌన్, జనవరి27(ఆంధ్రజ్యోతి):వచ్చేనెల4,5 తేదీల్లో భద్రాచలంలో నిర్వహించే పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ వాల్‌పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. నగరంలోని రామనర్సయ్య విజ్ఞానకేంద్రంలో పీడీఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, పీడీఎస్‌యూ నాయకులతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు. జనరల్ కౌన్సిల్‌లో విద్యారంగ సమస్యలు పరిష్కరించి, విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు తీర్మానాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వేంకటేష్, డివిజన్ కార్యదర్శి పృథ్వీనగర కార్యదర్శి యశ్వంత్, నాయకులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కామేపల్లి, జనవరి27(ఆంధ్రజ్యోతి): పేదల అభ్యున్నతయే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం కామేపల్లి రైతువేదికలో కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఎన్ని అడ్డంకులు వచ్చిన ప్రజల సంక్షేమానికే పెద్ద పీట వేశారన్నారు. 10సంవత్సరాల పాలనలో ప్రజలకు చేసిందేమి లేదన్నారు. ఇప్పుడు ప్రభుత్వం సంక్షేమాలు అమలు చేస్తుంటే విమర్శిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, మేకల మల్లిబాబు, ధనియాకుల హనుమంతరావు, వీరభద్రం, గబ్రూ, గింజల నర్సింహరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, డీఎస్, సరిరాం ఎమ్మార్వో సుధాకర్, ఎంపీడీఓ రవీందర్, ప్రేమ్, దొడ్ల వేణు, రాజేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: సీఐ



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ మురళి

ముదిగొండ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నేరాల నియంత్రణ, ప్రజలకు భద్రత కల్పించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ మురళీ సూచించారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు రక్షణ కల్పించడంలో, సమాజ భద్రతను పెంచడంలో సహాయపడతాయని తెలిపారు. 90శాతం నేరాలను తగ్గించవచ్చునని పేర్కొన్నారు. ప్రతి దుకాణం ఎదుట సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నేర రహిత సమాజం కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ అనంతరాములు, ఏఎస్‌ఐలు సాంబశివరావు, శ్రీనివాసరావు, హెడ్‌కానిస్టేబుల్ సూర్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, నాయకులు ఉసికల రమేష్, షాపు యజమానులు పాల్గొన్నారు.

## మునిసిపాలిటీలకు స్పెషలాఫీసర్‌గా
## అదనపు కలెక్టర్ శ్రీజ



వైరా, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లాలోని మూడు మునిసిపాలిటీల్లో సోమవారం ప్రత్యేక అధికారుల పాలన మొదలైంది. ఆదివారంతో మునిసిపల్ పాలకవర్గాల పదవీ కాలం ముగిసింది. దాంతో ఖమ్మం జిల్లాలోని వైరా, మధిర, సత్తుపల్లి మునిసిపాలిటీలకు జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) శ్రీజను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం నుంచి మూడు మునిసిపాలిటీలకు అదనపు కలెక్టర్ శ్రీజ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టనున్నారు.

# నిరుపయోగంగా ఓవర్‌హెడ్ ట్యాంకులు

» గ్రామాలకు అందని మిషన్ భగీరథ నీరు » పట్టించుకోని అధికారులు

ఏన్కూరు, జనవరి27(ఆంధ్రజ్యోతి): ఏన్కూరు మండలంలో మిషన్ భగీరథ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మరింత లోపభూయిష్టంగా మారింది. ప్రధాన రహదారుల్లో లీకులతో చెరువులను తలపించేలా నీరు వృథాగా పోతుంది. ఒక్క తూతక్కలింగన్నపేటలోనే 20 చోట్లకి పైగానే లీకేజీలున్నాయి. అయినా పట్టించుకోని నాథుడే కరువయ్యారు. ప్రతి గ్రామం లో ఇదే విధంగా లీకేజీలతో నీరు వృథాగా పో తుంది. లీకులతో బురద నీరు రావడం, ఓవర్‌హెడ్ ట్యాంకులు శుభ్రం చేయకపోవడంతో ఆనీటిని సేవించడానికి ప్రజలు భయపడుతున్నారు.

సూర్యతండా, ఎర్రబోడుతండా గ్రామాల ప్రజలకు మిషన్ భగీరథ నీరు సరఫరా కాక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఏన్కూరు థియేటర్ సమీపంలోని ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించి వదిలేశారు. ఈట్యాంకు పరిధిలో నల్లాలను కూడా ఏర్పాటు చేయలేదు. గుడ్ న్యూస్ స్కూల్ ఎదురుగా ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంకు కూడా నిరుపయోగంగా ఉంది. తూతక్కలింగన్నపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీవాసులు గత రెండు నెలల నుంచి తాగు నీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈవిషయమై అధికారులకు ఇటీవల ఫిర్యాదుచేసినా ఫలితం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఈ కాలనీవాసులు బోరు నీరునే వాడుతుండడంతో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ఇకనైనా ఉన్నతాధికారులు పర్యవేక్షించి సత్వరమే సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



ఏన్కూరు థియేటర్ వద్ద నిరుపయోగంగా ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంక్

### భగీరథ నీటిని విడుదల చేయాలి
- ఇంజం దేవదాసు, ఇందిరానగర్‌కాలనీ



మిషన్ భగీరథ నీరు రాక ఇందిరనగర్ కాలనీవాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. స్థానిక పొలాల్లోని బోర్ల వద్ద నుంచి నీరు తెచ్చుకుంటున్నాం.

అనేకమార్లు అధికారులకు విన్నవించినా స్పందనలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలకు భగీరథ మంచినీటి సరఫరా జరిగేలా చూడాలని కోరుతున్నాం.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

» వైరా ఎంవీఐ ఏ.వరప్రసాద్

తల్లాడ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణ కోసం విద్యార్థి దశనుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని వైరా ఎంవీఐ ఏ.వరప్రసాద్ అన్నారు. సోమవారం తల్లాడ మండలం పినపాక డాన్ బోస్కో ఉన్నత పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకపోవడం, నిర్లక్ష్యం కారణంగా తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఎంతోమంది ప్రాణాలు కోల్పోవ డం, క్షతగాత్రులు కావడం జరుగుతుందని వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా ప్రతి వాహనదారుడు ఆచరించేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఏ ఎంవీఐ ఎస్.రవిచందర్, ప్రిన్సిపల్ పాదర్ ప్రదీప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం ఆటో అడ్డగింత



ఎర్రబోడులో మద్యం ఆటోను అడ్డుకున్న గ్రామస్థులు

కారేపల్లి, జనవరి27(ఆంధ్రజ్యోతి): మండలంలో వైన్ షాపులకు చెందిన వ్యాపారులు మద్యం ఎమ్మార్పీ రేట్లకు విక్రయించకుండా అధిక ధరలకు అమ్ముతున్నారని ఆరోపిస్తూ సోమవారం గ్రామంలోకి వచ్చిన మద్యం సరఫరా ఆటోను గ్రామస్థులు అడ్డుకున్నారు. అధికధరలకు ఆటోల ద్వారా మద్యం సరఫరా చేస్తున్న ఆటోను గ్రామస్థులు అడ్డుకుని ఎక్సైజ్‌శాఖ అధికారులకు సమాచారం అందించారు. గ్రామస్థులు ఇచ్చిన సమాచారంపై శాఖ అధికారులు స్పందించ లేదని గ్రామస్థులు ఆరోపించారు. ఎమ్మార్పీ ధరలకు మద్యం విక్రయించాలని, బెల్టు షాపులకు ఎమ్మార్పీ ధరలకే మద్యం సరఫరా చేయాలని లేకుంటే గ్రామాల్లో మద్యంతో తిరిగే ఆటోలను అడ్డుకుంటామని గ్రామస్థులు హెచ్చరించారు.

## పీడీఎస్‌యూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

» పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్

వైరా, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఫిబ్రవరి నాలుగైదు తేదీల్లో భద్రాచలంలో జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్ర దం చేయాలని ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ పిలుపునిచ్చారు. ఆసం ఘం వైరా డివిజన్ కమిటీ సమావేశంలో సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జనరల్ కౌన్సి ల్ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. జనరల్ కౌన్సిల్‌కు విద్యార్థులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, స్పందన, అనూష, అలేఖ్య, నవీన్, ప్రసాద్, యవ్వంత్, పృథ్వీ, అనిల్, రాజేష్, వినయ్ పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

## నరసింహారావు కుటుంబానికి సంభాని పరామర్శ

కల్లూరు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): కల్లూరులో ఇటీవల మృతి చెందిన విశ్రాంత అటవీశాఖ అధికారి ఉప్పు నరసింహారావు కుటుంబాన్ని సోమవారం మాజీ మంత్రి సంభాని పరామర్శించారు. ఈ సందర్భంగా నరిసింహారావు చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు తదితరులు ఉన్నారు.



నరసింహారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సంభాని



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

## పెనుబల్లి ఆస్పత్రిని సందర్శించిన
## పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ టీం

పెనుబల్లి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిని తమిళనాడు రాష్ట్రంలోని గాంధీగ్రామ్‌కు చెందిన పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ టీం సోమవారం సందర్శించారు. ఈ బృందంలో రీసెర్చ్ ఆఫీసర్లు డాక్టర్ మురిగేష్, డాక్టర్ శాండిల్‌కుమార్, రామారావు పరిశీలించారు. ఆసుపత్రిలో అవసరమైన రక్తం నిల్వ కేంద్రం, దంతవైద్యుడి చైర్ వంటి సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ఈ బృందంతోపాటు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్లకు అందుతున్న చికిత్సలు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని డాక్టర్లతో సంప్రదించి శుభ్రత, సౌకర్యాల గురించి ఆరా తీశారు. కొత్త మంచినీటి ట్యాంకు, పైపులైన్ సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో అన్నపూర్ణను ఆదేశించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.కిరణ్‌కుమార్, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ రంజిత్‌కుమార్, నర్సింగ్ స్టాఫ్ రాజేశ్వరి పాల్గొన్నారు.

## 'కుమ్మరులు ఐక్యంగా ఉండాలి'



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటనారాయణ

వైరా, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): కుమర్లంతా రాజకీయంగా ఎదగాలని నాయకుడు గుమ్మడదల వెంకటనారాయణ అన్నారు. శ్రీమల్లమాంబ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో సోమవారం వైరాలో మండలస్థాయి కుమ్మరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్మర్లంతా ఐక్యతను చాటాలని ఆయన పిలుపునిచ్చారు. కుమర్లంతా రాజకీయంగా ఎదగాలని వచ్చే పంచాయతీ, ఎంపీటీసీ, మునిసిపాలిటీ ఎన్నికల్లో కుమ్మర్ల ప్రాతినిధ్యం పెరిగేలా వ్యవహరించాలని కోరారు. కుమ్మర్ల సమస్యల పరిష్కారానికి ప్రభు త్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు చిలివేరు జనార్ధన్, నాయకులు దరిపల్లి చంద్రశేఖర్, వీరబాబు, శ్రీనివాసరావు, చలిగంటి బిక్షం, దునుకు వేలాద్రి, కొల్లూరి పరశురాం, సంగెపు వెంకటేశ్వర్లు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఏఐ రహదారికి మరమ్మతులు

కల్లూరు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) కల్లూరు పట్టణంలో ఎగుడు దిగుడుగా మారిన ఎన్‌హెచ్‌ఏ రహదారిపై సంబంధిత అధికారులు మరమ్మతుల పనులు చేపట్టారు. గత ఏడాదిన్నర క్రితం ఎన్‌హెచ్‌ఏఐ రహదారిపై గుత్తేదారు బీటీ పనులు చేసిన సమయంలో ఎగుడు దిగుడుగా మారింది. దీంతో మండల పరిధిలోని పాయాపూరు, మిట్టపల్లి (తల్లాడ) నుంచి రహదారిపై బీటీ సమాతరంగా పరచకపోవడంతో ఎగుడు దిగుడుగా మారి ప్రమాదాలకు నిలయమైంది. కల్లూరు పట్టణంలో ప్రధానంగా మెయిన్ సెంటర్‌లో జనసంచారంతో పాటుగా వాహనాల రద్దీ కూడా అధికంగా ఉంటుంది. దీంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడటమే కాక పలువురు మృతి చెందారు. ఈ విషయమై ఆంధ్రజ్యోతిలో ఇటీవల 'ఎగుడు దిగుడుగా రహదారి' అనే శీర్షికతో ప్రచురితమైన కథనంపై ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు ఎట్టకేలకు స్పందించారు. దీంతో కల్లూరు పట్టణంలో ఎక్కడైతే ఎగుడు దిగుడుతో ప్రమాదకరంగా రహదారి విస్తరించి ఉందో ఆ ప్రదేశాన్ని గుర్తించి రహదారిని సమాతరం చేసేలా పనులు చేపట్టారు. ఈ విషయమై ఎన్‌హెచ్‌ఏఐ ఇంజనీరింగ్ అధికారి యస్‌కె అబ్దుల్ రషీద్ మాట్లాడుతూ కల్లూరు పట్టణంలో ఎగుడు దిగుడుగా మారిన రహదారి ప్రదేశాలను గుర్తించి రహదారిని సమాంతరంగా చేస్తున్నట్లు తెలిపారు.



కల్లూరులో ఎన్‌హెచ్‌ఏఐ రహదారిపై మరమ్మతులు చేస్తున్న దృశ్యం

## 30న రాజశ్యామల యాగం

సత్తుపల్లి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులోని పెద్ద వంతెన వద్ద వేంచేసియున్న శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో ఈనెల 30వ తేదీ నుంచి రాజశ్యామల సహిత దశమహావిద్య యాగం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ, పుణ్యావాహవచనం, మహాసంకల్పం, అంకురార్పణ, దీక్షాధారణ, యాగశాల ప్రవేశం, కలశస్థాపన, శ్రీ చకార్చన, కుండ మండప సంస్కారము, అగ్ని ప్రతిష్ఠాపన, లక్ష్మీగణపతి, రాజశ్యామల హోమం, కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతిరోజూ యాగంలో శ్రీ చక్ర నవావరణ అర్చన, కుంకుమార్చన, లక్ష్మీగణపతి హోమం, రాజశ్యామల హోమం, చతుర్వేద స్వస్తి పంచాయతన పూర్వక పరదేవతార్చన, నవదుర్గా సహిత వనదుర్గా హోమం, పంచాయతన పూర్వక అర్చన సాగనున్నట్లు నిర్వహకులు బ్రహ్మశ్రీ తేరాల సుబ్రహ్మణ్యశాస్త్రి తెలిపారు.

## పెనుబల్లి రైతులకు అందిన రైతు భరోసా

పెనుబల్లి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో రైతుల ఖాతాల్లోకి సోమవారం రైతుభరోసా నగదు జమకావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మోడల్ గ్రామంగా ఎంపికైన రామచంద్రాపురం గ్రామంలో పట్టాదారు పాస్‌పుస్తకం ఉన్న ప్రతి రైతుకు రైతుభరోసా జమ చేశారు. ఈ సందర్భంగా రైతుభరోసా జమచేయటానికి కృషిచేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి, సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి గ్రామ రైతులు, మాజీ సర్పంచ్ షేక్.కరీముల్లా కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరోగ్య ఉపకేంద్రానికి పరికరాల వితరణ



ఫ్రిజ్‌ను వితరణగా అందిస్తున్న దృశ్యం

ఏన్కూరు, జనవరి27(ఆంధ్రజ్యోతి): నాచారం గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సోమవారం ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రానికి వాటర్ ప్యూరీఫయిర్, ఫ్రిజ్, టేబుల్‌ను వితరణగా అందించారు. ఒక్కంతల నాగార్జున ప్యూరీఫైర్‌వాటర్, యండ్లూరి చంద్రశేఖర్ ఫ్రిజ్, సాగర్ అవినాష్ టేబుల్‌ను అందించారు. ఈ సందర్భంగా దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్‌రాములు, మౌనిక, సీహెచ్‌వో శివరాజు, దుర్గాప్రసాద్, స్వాతి, నిర్మల, ఆశాలక్ష్మి, ఉపాధ్యాయులు, హెల్పింగ్‌హ్యాండ్స్ సభ్యులు వక్కంతుల నాగార్జున, దేవుల వెంకటేశ్వర్లు, చెరుకుమల్ల అప్పారావు, దొడ్డపిన్ని అప్పారావు, ఏరువా సాయి, గవిని దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లకు సన్మానం

వైరా, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): వైరా మునిసిపాలిటీలోని తాజా మాజీ బీఆర్ఎస్ కౌన్సిలర్లను సోమవారం ఆపార్టీ ఆధ్వర్యంలో సన్మానించారు. మాజీ వైస్‌చైర్మన్ ముళ్లపాటి సీతరాములు, మాజీ కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వరరావు, ఏదునూరి పద్మజ, మాదినేని సునీత, దారెల్లి పవిత్రకుమారి, చల్లగుండ నాగేశ్వరరావు, తడికమళ్ల నాగేశ్వరరావు, వేణు, కోఆప్షన్ సభ్యులు నూకల అన్నపూర్ణ, అప్పం సురేష్‌ను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున్‌రావు, జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్.లాల్‌మహ్మద్, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, పెరుమాళ్ల కృష్ణమూర్తి, నూకల ప్రసాద్, వాసు, దుర్గాప్రసాద్, ప్రేమ్‌కుమార్, శ్రీను, సత్యనారాయణ పాల్గొన్నారు.



మాజీ కౌన్సిలర్లను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం

సత్తుపల్లి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతులమీదుగా ఉత్తమ అధికారిగా జిల్లా మైనార్టీ గురుకులాల రీజినల్ ఆఫీసర్, సత్తుపల్లి మైనార్టీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ కే.వెంకట్రామయ్య అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులను ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ శేషగిరి, మాధురి, చంద్రశేఖర్, ఉమామహేశ్వరిరావు, అనిత, సతీష్, ఆయేషాకౌసర్, షమీమ్, అరుణ, సత్యనారాయణ, నయీముద్దీన్, అహ్మద్‌ఖాన్, రామకృష్ణ, కాంతారావు, లక్ష్మీజీ, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

### వైరాలో కంప్యూటర్ ఆపరేటర్‌కు ....

వైరా, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్‌గా ఎంపికై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ నుంచి ప్రశంసాపత్రం అందుకున్న ఈలప్రోలు శ్రీనివాసరావును సోమవారం ఎంపీడీవో సరస్వతీ ఆధ్వర్యంలో సిబ్బంది సన్మానించారు. గత కొన్ని సంవత్సరాలుగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శ్రీనివాసరావు కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తూ ఉత్తమ ప్రశంసాపత్రాన్ని అందుకోవడం తమందరికీ గర్వకారణమని ఎంపీడీవో పేర్కొన్నారు. ఎంపీవో జ్యోత్స్నదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

### పెనుబల్లిలో తహసీల్దార్‌కు ....

పెనుబల్లి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికైన గంటా ప్రతాప్‌ను ప్రజలు, అధికారులు అభినందించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఉత్తమ తహసీల్దార్‌గా గంటా ప్రతాప్‌కు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. సోమవారం పెనుబల్లి మండల అధికారులు, ప్రజలు తహసీల్దార్ గంటా ప్రతాప్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీవో ఉపేంద్రయ్య, వ్యవసాయ అధికారి ఏపీఎస్.ప్రసాదరాజు, ట్రాన్స్‌కో ఏఈలు రవితేజ, భుజంగకుమార్, నాగేశ్వరరావు, రెవెన్యూ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



వెంకట్రామయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



వైరాలో శ్రీనివాసరావును సన్మానిస్తున్న ఎంపీడీవో



పెనుబల్లిలో తహసీల్దార్ ప్రతాప్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## యూపీఎస్ విధానాన్ని
## ఉపసంహరించుకోవాలని వినతి

బోనకల్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న యూపీఎస్ విధానాన్ని ఉపసంహరించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం తగు ప్రాతినిధ్యం చేయాలని కోరుతూ సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పీఆర్టీయూ నాయకులు తహసీల్దార్ ఎ. పున్నం చందర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. తమ సంఘ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పాత పింఛన్ విధానాన్ని అమలు చేయడంలో బాగంగా ప్రభుత్వం కృషి చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా నాయకులు రత్న కుమార్, కొమ్ము శ్రీనివాసరావు, చింతల రవి కుమార్, మద్దినేని వెంకటేశ్వరరావు, రవి కిరణ్, ఝాన్సిరాణీ, కొండలరావు, రామారావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న పీఆర్టీయూ నాయకులు

## లోఓల్టేజి నివారణకు ప్రణాళిక



నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

కల్లూరు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): కల్లూరు మండల పరిధిలోని రావికంపాడు గ్రామంలో విద్యుత్ సరఫరాలో లోఓల్టేజి సమస్యను అధికమించేందుకు సోమవారం విద్యుత్ శాఖ అధికారులు నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. రాబోయే వేసవి సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజల విజ్ఞాపనను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని, ఈ క్రమంలో 25 కెపాసిటీ గల లైటర్‌ను ఏర్పాటు చేశామని విద్యుత్‌శాఖ ఏఈ రామిరెడ్డి తెలిపారు. రావికంపాడులో లోఓల్టేజి నివారణ కోసం స్పందించిన విద్యుత్ శాఖ అధికారులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

పెనుబల్లి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): వీఎంబంజర్ జడ్పీఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు సోమవారం అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని ఎంఈవో సత్యనారాయణ ప్రారంభించారు. పదోతరగతి విద్యార్థులకు సాయంత్రం వేళల్లో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల విరాళాలతో అల్పాహారం అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈవీ.రామారావు, షకీలా, వాసం వెంకటేశ్వరరావు, కె.మాధవి, చీపు భాస్కర్‌రావు, ముత్తయ్య, కృష్ణప్రియ, నాగేశ్వరరావు, వంగా రామారావు, షేక్.జాన్‌బీ, కె.శ్రీనివాసరావు, రాజు, బండి రాము పాల్గొన్నారు.



విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్న ఎంఈవో సత్యనారాయణ

## గౌరిగూడెంలో ఆరోగ్యంపై కళాజాత



ఆరోగ్య సూత్రాలను వివరిస్తున్న కళాజాత బృందం

సత్తుపల్లిరూరల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): వాతావరణంలో శరీరంలో వచ్చే మార్పులకు అనుగుణంగా వివధ రకాల అలర్జీలు, అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, ఉష్ణోగ్రతల్లో మార్పులు పీహెచ్ స్థాయిలను దెబ్బతీస్తాయని గంగారం పీహెచ్‌సీ వైద్యుడు ఏ.అవినాష్ అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మండలంలోని రేజర్ల, గౌరిగూడెం గ్రామాల్లో ఆరోగ్య జాగ్రత్తలపై సోమవారం కళాజాత నిర్వహించారు. క్రమం తప్పకుండా రుతువులను అనుసరించి ఆహార నియమాలు పాటించాల్సి ఉంటుందని, దీనివల్ల సీజనల్ వ్యాధులు దరిచేరవని, ఆరోగ్యంగానూ ఉంటారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిల్లోనే కాన్పులు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.